

ప్రజా న్యూస్
నెటవర్క్
నిజం.. సమాజం.. ప్రజా కోసం.. తెలుగు దినపత్రిక



సంపుటి :01,సంచిక : 191,చీఫ్ ఎడిటర్ : వి.శివ కృష్ణ, వెల : 02,ఆదివారం , తేదీ : 15-11-2026

PUBLISHED BY HYDERABAD : Circulation Areas:

సూర్యాపేట జిల్లా,నల్లగొండ జిల్లా,యాదాద్రి భువనగిరి జిల్లా,సంగారెడ్డి జిల్లా,రంగారెడ్డి జిల్లా,మల్కాజ్గిరి,వనపర్తి జిల్లా,మేడ్చల్ -మల్కాజ్ గిరి జిల్లా,కాకినాడ,వైజాగ్,పల్నాడు.

రాజకీయాల్లో పోటీ..
అభివృద్ధిలో సహకారం
మోదీతో సాన్నిహిత్యంపై డీకే శివకుమార్

- అభివృద్ధి పనుల విషయంలో కేంద్రంతో కలిసి పనిచేస్తామన్న డీకే శివకుమార్
- మోదీతో తనకు సత్సంబంధాలు ఉన్నాయంటూ జరుగుతున్న చర్చలపై స్పందన
- రాజకీయాలను, అభివృద్ధిని వేర్వేరుగా చూడాలని వ్యాఖ్య
- పలు కార్యక్రమాల్లో మోదీతో శివకుమార్ సరదాగా మాట్లాడటంతో రాజకీయ వర్గాల్లో చర్చ
- రాష్ట్ర ప్రయోజనాల కోసం కేంద్రం దృష్టికి తీసుకెళ్లాల్సిన అంశాలను ప్రస్తావించానని వెల్లడి



ఢిల్లీ : రాజకీయ ప్రత్యర్థులుగా ఉన్నప్పటికీ అభివృద్ధి పనుల విషయంలో కేంద్రంతో కలిసి పనిచేస్తామని కర్ణాటక ముఖ్యమంత్రి డీకే శివకుమార్ స్పష్టం చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో తనకు సత్సంబంధాలు ఉన్నాయంటూ జరుగుతున్న చర్చలపై స్పందిస్తూ.. రాజకీయాలను, అభివృద్ధిని వేర్వేరుగా చూడాలని వ్యాఖ్యానించారు. "రాజకీయాల్లో పోటీ పడతాం.. అభివృద్ధిలో సహకరించుకుంటాం" అని పేర్కొన్నారు.

భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందం తుది దశకు చేరుకుంది



భారత్- అమెరికా వాణిజ్య ఒప్పందానికి సంబంధించిన చాలా సమస్యలు పరిష్కారమయ్యాయని విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ పేర్కొన్నారు.

ఢిల్లీ : భారత్- అమెరికా వాణిజ్య ఒప్పందం గురించి విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇరు దేశాల మధ్య ప్రతిపాదిత వాణిజ్య ఒప్పందానికి సంబంధించి సుంకాలతో సహా చాలా సమస్యలు పరిష్కారమయ్యాయని తెలిపారు. మిగిలిన కొన్ని అంశాలపై చర్చలు కొనసాగుతున్నాయని వివరించారు. త్వరలోనే ఈ ఒప్పందం ఖరారు కావొచ్చని వెల్లడించారు. మిగతా..2లో

విదేశీ ప్రభుత్వాలపై ఒత్తిడి తెచ్చేందుకు
చైనా విదేశీ పౌరులను నిర్బంధిస్తోందన్న నివేదిక

- ఈ విధానాన్ని 'హోస్టేజ్ డిప్లామసీ'గా అభివర్ణన
- చెక్, అమెరికా, జపాన్, బ్రిటన్ పౌరులు సహా పలువురు ఈ తరహా చర్యలకు గురి
- సేఫ్‌గార్డ్ డిఫెండర్స్ సంస్థ వ్యవస్థాపకుడు పీటర్ డాలిన్ విశ్లేషణ
- వెలుగులోకి వచ్చిన ఘటనలు వాస్తవ సంఖ్యలో కొంత భాగమేనని వెల్లడి



ఢిల్లీ : ఇతర దేశాల ప్రభుత్వాలపై ఒత్తిడి తెచ్చేందుకు చైనా విదేశీ పౌరులను నిర్బంధిస్తోందా? వారిని దౌత్యపరమైన బేరసారాలకు సాధనంగా ఉపయోగించుకుంటోందా? చైనాలో విదేశీయులను అదుపులోకి తీసుకుంటున్న ఘటనలు పెరుగుతున్న నేపథ్యంలో ఈ అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. బీజింగ్ అనుసరిస్తున్న ఈ వైఖరిని 'హోస్టేజ్ డిప్లామసీ'గా ఓ నివేదిక అభివర్ణించింది. చైనా పోలీసులు, దేశ భద్రతా మంత్రిత్వ శాఖ (ఎంఎస్ఎస్) విదేశీ పౌరులను లక్ష్యంగా చేసుకుంటున్న తీరు ఆందోళన కలిగిస్తోందని 'ది డిప్లొమాట్'లో ప్రచురితమైన కథనం పేర్కొంది. ఇప్పటివరకు వెలుగులోకి వచ్చిన ఘటనలు వాస్తవ పరిస్థితికి చిన్న భాగం మాత్రమే కావచ్చని నివేదిక అభిప్రాయపడింది. విదేశీ పౌరులను తమ విదేశాంగ విధానానికి మిగతా..2లో

తెలంగాణ ప్రజలకు
రాహుల్ గాంధీ సమాధానం చెప్పాలి



- హైదరాబాద్ పర్యటనలో ఉన్న ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీని నిలదీసిన కేటీఆర్
- కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టో అబద్ధాల పుట్ట అంటూ ఎక్స్ వేదికగా ధ్వజం
- 420 హామీలు, 13 డిక్లరేషన్లు, 6 గ్యారెంటీల అమలుపై సూటి ప్రశ్నలు

హైదరాబాద్: తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలుపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ హైదరాబాద్ పర్యటన నేపథ్యంలో ఆయన సామాజిక మాధ్యమం 'ఎక్స్' వేదికగా ప్రశ్నల వర్షం కురిపించారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఎందుకు అమలు చేయడం లేదో రాష్ట్ర ప్రజలకు రాహుల్ గాంధీ వెంటనే సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టో 'అభయ హస్తం'

తెలంగాణ గిగ్ వర్కర్లకు గుడ్‌న్యూస్..
రూ.5 లక్షల బీమా, రూ.10 లక్షల వైద్యం

- సంక్షేమ పథకాన్ని రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి కలిసి ప్రారంభం
- ఈ పథకం కింద రూ.5 లక్షల జీవిత బీమా
- రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా రూ.10 లక్షల వరకు ఉచిత వైద్యం
- హైదరాబాద్‌లో జరిగిన సభకు ముందు గిగ్ వర్కర్ల భారీ బైక్ ర్యాలీ
- అనంతరం గిగ్ వర్కర్లతో రాహుల్ ముఖాముఖి



హైదరాబాద్: తెలంగాణలో గిగ్ వర్కర్లకు సామాజిక భద్రత కల్పించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కీలక అడుగు వేసింది. వారికి రూ.5 లక్షల జీవిత బీమాతో పాటు రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం కింద రూ.10 లక్షల వరకు ఉచిత వైద్య సదుపాయం అందించనున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. హైదరాబాద్‌లోని జయభేరీ గ్రౌండ్స్‌లో శనివారం నిర్వహించిన సభలో లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీతో కలిసి 'తెలంగాణ గిగ్ వర్కర్ల సామాజిక భద్రత, సంక్షేమ పథకం' విధివిధానాలను ఆయన ప్రారంభించారు.

గిగ్ వర్కర్లకు చట్టబద్ధమైన గుర్తింపు

ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. గిగ్ వర్కర్లు కష్టానికి తగిన ఆదాయం పొందలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో రాహుల్ గాంధీని కలిసిన గిగ్ వర్కర్లు తమకు చట్టపరమైన రక్షణ, గుర్తింపు లేదని సమస్యలు వివరించారని గుర్తుచేశారు.

రాహుల్ గాంధీ నాయకత్వం కోసం
దేశం ఎదురుచూస్తోంది



- రాహుల్ గాంధీ నాయకత్వం కోసం దేశం ఎదురు చూస్తోందని తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల శాఖామంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి అన్నారు.
- ఈ మేరకు హైదరాబాద్‌లో నిర్వహిస్తున్న 'భారత్ సమ్మిట్ 2వ ఎడిషన్' కార్యక్రమంలో మాట్లాడారు.

హైదరాబాద్, నవంబర్ 14: రాహుల్ గాంధీ నాయకత్వ లక్షణాల గురించి ప్రపంచం మాట్లాడుకుంటోందని.. దేశం ఆయన నాయకత్వం కోసం ఎదురు చూస్తోందని తెలంగాణ రాష్ట్ర నీటి పారుదల శాఖామంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. మిగతా..2లో

ట్రైన్ టికెట్ ఒకటే - కానీ దేశమంతా తిరగొచ్చు



సాధారణంగా ఏదైనా ట్రైన్ టికెట్ తీసుకుంటే ఒకసారితో దాని గడువు ముగిసిపోతుంది. కానీ ఇండియన్ రైల్వే అందిస్తోన్న ఈ స్పెషల్ ట్రైన్ టికెట్ 56 రోజులపాటు చెల్లుతుంది.

ఢిల్లీ : దేశంలో రోజూ లక్షల సంఖ్యలో ప్రజలు రైళ్లలో ప్రయాణాలు చేస్తుంటారు. సుదూర ప్రయాణాల కోసం ఎక్కువ మంది ట్రైన్ జర్నీకే ఓటేస్తారు. ఎందుకంటే తక్కువ ఖర్చుతో గమ్యస్థానాలకు చేరుకునే అవకాశం ఉంది. అయితే సాధారణంగా రైలులో ప్రయాణం చేయాల్సివచ్చినప్పుడు, వెళ్లాల్సిన గమ్యానికి మిగతా..2లో

రాహుల్ గాంధీ హామీలన్నీ గాలి మాటలే



గిగ్ వర్కర్లకు ఆరోగ్య భద్రత కల్పిస్తామనడం పెద్ద జోక్ అంటూ బండి సంజయ్ ఎద్దేవా
కాంగ్రెస్ ప్రకటించిన 6 గ్యారంటీలు గాలి మూటలుగా మిగిలిపోయాయని విమర్శ
గతంలో ఇచ్చిన వరంగల్, కామారెడ్డి డిక్లరేషన్ల అమలు ఏమైందో ప్రజలకు చెప్పాలని డిమాండ్

హైదరాబాద్: హైదరాబాద్‌లో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రకటించిన గిగ్ వర్కర్ల సంక్షేమ పథకంపై కేంద్ర హోంశాఖ సహాయ మిగతా..2లో

కాకినాడ మేయర్ పీఠంపై ఉత్కంఠ..
వైసీపీ అభ్యర్థి ఖరారు..



- కాకినాడ కార్పొరేషన్ ఎన్నికలపై పెరిగిన రాజకీయ వేడి
- మేయర్ అభ్యర్థిగా కాద సత్యశ్రీని ప్రకటించిన వైసీపీ
- పొత్తులో భాగంగా జనసేనకు దక్కిన కాకినాడ మేయర్ సీటు
- అభ్యర్థి ఎంపికపై జనసేనలో కొనసాగుతున్న కసరత్తు
- ఇరు పక్షాలకూ ప్రతిష్ఠాత్మకంగా మారిన ఎన్నికల పోరు

కేంద్రం, ఎన్నికల సంఘం, అదానీపై
రాహుల్ గాంధీ తీవ్ర విమర్శలు

- హైదరాబాద్‌లో భారత్ సమ్మిట్ 2026 ముగింపు వేడుకలో రాహుల్ గాంధీ కేంద్రం, ఎన్నికల సంఘం, అదానీపై తీవ్ర విమర్శలు గుప్పించారు.
- 14 కోట్ల ఓట్ల తొలగింపు, దేశ వనరుల దుర్వినియోగం మీద ఆరోపణలు చేశారు.



హైదరాబాద్, నవంబర్ 14: హైదరాబాద్ వేదికగా జరిగిన ప్రతిష్ఠాత్మక అంతర్జాతీయ సదస్సు 'భారత్ సమ్మిట్ 2026' ముగింపు కార్యక్రమంలో లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పాల్గొని ప్రసంగించారు. 2014 తర్వాత దేశ రాజకీయాల్లో వచ్చిన మార్పులు, ఎన్నికల వ్యవస్థ, ఆర్థిక విధానాలపై ఆయన కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. హైదరాబాద్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్ వేదికగా జరిగిన ఈ కార్యక్రమంలో రాహుల్ గాంధీ దేశంలో జరుగుతోన్న పలు అంశాల్ని స్పృశించారు. 2014లో దేశంలో జరిగిన ఎన్నికలు అంతకుముందు జరిగిన ఎన్నికలకంటే పూర్తిగా భిన్నమైనవని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. ఆ ఎన్నికల సమయంలో మిలియన్ల కొద్దీ డబ్బు రాజకీయాల్లోకి ప్రవహించిందని, అది దేశ రాజకీయ ముఖచిత్రాన్నే పూర్తిగా మార్చివేసిందని అన్నారు. దేశంలో విపరీతమైన నగదు ప్రవాహం (లిక్విడిటీ) కారణంగా రాజకీయ వ్యవస్థ మొత్తం భ్రష్టుపట్టిపోయిందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. 2024 ఎన్నికల సమయంలో ఏకంగా 14 కోట్ల మంది ఓటర్లు కాదని ఎన్నికల సంఘం (ఈసీ) పేర్కొందని రాహుల్ గాంధీ చెప్పుకొచ్చారు. అంత పెద్ద మొత్తంలో ఓట్లు తొలగించి ఎన్నికలు జరిపితే, వాటిని అసలు ఎన్నికలు అని ఎలా అంటారని ఆయన ప్రశ్నించారు. మిగతా..2లో

కోస్తాంధ్రకు తుపాను హెచ్చరిక..
18 నుంచి భారీ వర్షాలు!



- బంగాళాఖాతంలో క్రమంగా బలపడుతోన్న అల్పపీడనం
- నవంబర్ 16 సాయంత్రానికి తుపానుగా మారే అవకాశం
- కోస్తాంధ్ర, ఒడిశాలలో 18, 19 తేదీల్లో భారీ వర్షాల సూచన
- సముద్రంలోకి వెళ్లవద్దని మత్స్యకారులకు హెచ్చరిక
- నవంబర్ 15 నాటికి తీరానికి తిరిగి రావాలని అధికారుల సూచన

అమరావతి : బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం మిగతా..2లో

మొదటి పేజి తరువాయి

కేంద్రం, ఎన్నికల సంఘం, అదానీపై రాహుల్ గాంధీ తీవ్ర విమర్శలు

ప్రధాని నరేంద్ర మోదీ, పారిశ్రామికవేత్త గౌతమ్ అదానీ మాత్రమే దేశాన్ని ఆక్రమిస్తున్నారని రాహుల్ గాంధీ ఆరోపించారు. దేశంలోని కీలకమైన పోర్టులు, ఎయిర్‌పోర్టులు, గనులు (మైన్స్) అన్నీ అదానీ చేతుల్లోకి వెళ్లిపోతున్నాయని విమర్శించారు. రాజ్యాంగబద్ధమైన అన్ని వ్యవస్థలు వారి చేతుల్లోనే బందీ అయ్యాయని, ప్రతిపక్షంగా తాము ఏదైనా చేద్దామన్నా వ్యవస్థల నుంచి ఎలాంటి మద్దతు లభించడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవస్థలు సహకరించకపోయినా తాము నిరాశ చెందకుండా నేరుగా ప్రజల్లోకి వెళ్లగలిగామని రాహుల్ తెలిపారు. కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు సాగిన 'భారత్ జోడో' పాదయాత్ర ద్వారా కోట్లాది మంది ప్రజలను నేరుగా కలుసుకున్నామని, ఆ ప్రయాణంలో మమ్మల్ని మేము మరింతగా తెలుసుకోగలిగామని చెప్పారు. రాజకీయాల్లో హింస, ద్వేషం, కోపం ఎన్నటికీ పనిచేయవని.. కేవలం ప్రేమ, అభిమానం, అహింస, సత్యం మాత్రమే ఎప్పటికీ గెలుస్తాయని ఆయన స్పష్టం చేశారు. తమ సిద్ధాంతాలకు కట్టుబడి, సత్యం, అహింసా మార్గంలోనే తమ పోరాటం కొనసాగుతుందని రాహుల్ గాంధీ ఉద్ఘాటించారు.

తెలంగాణ గిగ్ వర్కర్లకుఇండ్స్యూస్..
రూ.5 లక్షల బీమా, రూ.10 లక్షల వైద్యం

వారికి న్యాయం చేస్తామని అప్పట్లో రాహుల్ హామీ ఇచ్చారని, ఇప్పుడు ఆ మాట నిలబెట్టుకున్నారని పేర్కొన్నారు. వివిధ రంగాలకు చెందిన పలువురి అభిప్రాయాలు, సలహాలు తీసుకున్న తర్వాతే ఈ చట్టాన్ని రూపొందించినట్లు తెలిపారు. ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండటమే కాంగ్రెస్ పార్టీ విధానమని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు.

బైక్ ర్యాలీలో పాల్గొన్న రాహుల్, రేవంత్

సభకు ముందు శిల్పకళా వేదిక నుంచి జయభేరీ గ్రౌండ్స్ వరకు గిగ్ వర్కర్లు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, పలువురు మంత్రులు ఈ ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం జయభేరీ గ్రౌండ్స్‌లో రాహుల్ గాంధీ గిగ్ వర్కర్లతో ముఖాముఖి నిర్వహించారు. వారి సమస్యలు, డిమాండ్లను నేరుగా అడిగి తెలుసుకున్నారు.

రాహుల్ గాంధీ నాయకత్వం
కోసం దేశం ఎదురుచూస్తోంది

ఈ మేరకు హైదరాబాద్ వేదికగా నిర్వహించిన 'భారత్ సమ్మిట్'లో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాజధాని హైదరాబాద్ వేదికగా నవంబర్ 12 నుంచి 14వ తేదీ వరకు నిర్వహించిన 'భారత్ సమ్మిట్'లో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ మేరకు ఆయన తెలంగాణ అభివృద్ధి, రాహుల్ గాంధీ నాయకత్వ లక్షణాల గురించి మాట్లాడారు. 'రాహుల్ గాంధీ నాయకత్వం కోసం దేశం ఎదురు చూస్తోంది. ఆయన నాయకత్వ లక్షణాల గురించి ప్రపంచం గొప్పగా మాట్లాడుకుంటోంది. ఆయన నాయకత్వంలో తెలంగాణ అభివృద్ధిని ప్రపంచం గమనిస్తోంది' అని మంత్రి పేర్కొన్నారు. భారత్ సమ్మిట్‌లో రెండు రోజుల పాటు అర్థవంతమైన చర్చలు జరిగాయని మంత్రి ఉత్తమ్ కుమార్ తెలిపారు. సమ్మిట్‌లో జస్టిస్, డెమోక్రసీ అంశాలపై ప్రతినిధులు తమ అభిప్రాయాలను తెలిపారన్నారు. దానితో పాటు సంక్షేమం, సోషల్ జస్టిస్, జెండర్ జస్టిస్‌పై దీర్ఘంగా చర్చించినట్లు మంత్రి తెలిపారు.

తెలంగాణ ప్రజలకు రాహుల్ గాంధీ సమాధానం చెప్పాలి

పచ్చి అబద్ధాల పుట్ట అని కేటీఆర్ ఎద్దేవా చేశారు. తెలంగాణ ప్రజల సొమ్ముతో హైదరాబాద్‌లో పర్యటిస్తున్న రాహుల్ గాంధీ... కాంగ్రెస్ ఇచ్చిన 420 హామీలు, 13 డిక్లరేషన్లు, 6 గ్యారెంటీలపై ఎందుకు మౌనంగా ఉన్నారని ప్రశ్నించారు. బీసీ డిక్లరేషన్‌లో భాగంగా రూ. 1 లక్ష కోట్ల బడ్జెట్ కేటాయిస్తామని చెప్పి, మూడేళ్లలో రూ. 5,000 కోట్లు కూడా కేటాయించలేదని కేటీఆర్ ఆరోపించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల హామీని కూడా గాలికి వదిలేశారని మండిపడ్డారు. అలాగే ఏడాదికి 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని నమ్మబలికి, కేవలం 10 వేల ఉద్యోగాలతో సరిపెట్టారని విమర్శించారు. విద్యార్థులకు రూ. 5 లక్షల విద్యా భరోసా కార్డులు, పేద ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు రూ. 12 లక్షల చొప్పున ఇచ్చే అంబేద్కర్ అభయ హస్తం సాయం, మైనార్టీల నిధుల కేటాయింపుల్లోనూ ప్రభుత్వం విఫలమైందని ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేల ఫిరాయింపులు, రైతుల సమస్యలపై రాహుల్ గాంధీ ఎందుకు స్పందించడం లేదని కేటీఆర్ నిలదీశారు.

భారత్-అమెరికా వాణిజ్య
ఒప్పందం తుది దశకు చేరుకుంది

వాణిజ్య ఒప్పందం చర్చలు తుది దశకు చేరుకున్నాయని స్పష్టం చేశారు. మిగిలిన సమస్యలలో చాలా వరకు మన వైపు ఉన్నవి కావని, అమెరికా వైపు నుంచే ఎక్కువ మార్పులు జరగాల్సి ఉందని చెప్పారు. 'హెచ్‌టీ లీడర్‌షిప్ సమ్మిట్'లో జరిగిన ఒక చర్చా కార్యక్రమంలో పాల్గొన్న జైశంకర్ ఈ మేరకు మాట్లాడారు.

విదేశీయులను అడ్డుపెట్టుకుని ఒత్తిడి..
చైనా 'హోస్టేజ్ డిప్లామసీ'పై చర్చ

ఉపయోగపడే సాధనాలుగా భావించినప్పుడు వారిని నిర్బంధించేందుకు చైనా అధికారులు మరింత వెనుకాడటం లేదని తెలిపింది. చెక్ రిపబ్లిక్‌కు చెందిన ఓ పౌరుడిని చైనా పోలీసులు అదుపులోకి తీసుకున్న ఘటనను సేఫ్‌గార్డ్ డిఫెండర్స్ సంస్థ వ్యవస్థాపకుడు పీటర్ దాలిన్ ప్రస్తావించారు. చైనా గూఢచారిగా ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తిని విడుదల చేయాలని చెక్ ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకే ఇది జరిగి ఉండొచ్చని పేర్కొన్నారు. అమెరికాకు చెందిన ఇద్దరు పౌరులు, జపాన్‌కు చెందిన ఇద్దరు వ్యాపారవేత్తలు కూడా చైనా అధికారుల చర్యలకు గురైనట్లు తెలిపారు. అరుదైన ఖనిజాల రంగంలో పనిచేస్తున్న జపాన్ వ్యాపారవేత్తలను అదుపులోకి తీసుకున్నారని వివరించారు. ఓ బ్రిటిష్ పౌరుడు జైలు నుంచి విడుదలైన విషయం ఇటీవలే బయటపడిందని, ఓ చైనా జర్నలిస్టు ఆచూకీ, పరిస్థితి ఇప్పటికీ తెలియరాలేదని వెల్లడించారు. చైనా న్యాయవాదులు, జర్నలిస్టులు, స్వచ్ఛంద సంస్థల కార్యకర్తలు కూడా ఇలాంటి పరిస్థితులను ఎదుర్కొంటున్నారని తెలిపారు. వీరంతా సాధారణ అరెస్టు లేదా నిర్బంధానికి గురైనవారు మాత్రమే కాదని దాలిన్ పేర్కొన్నారు. నిర్దేశిత ప్రదేశంలో, వారిని బయటి ప్రపంచానికి తెలియకుండా ఉంచుతున్నారని ఆరోపించారు. గతంలో తాను కూడా ఈ విధానానికి బాధితుడినని వెల్లడించారు. చైనా కమ్యూనిస్ట్ పార్టీ ఈ విధానాన్ని విస్తృతంగా ఉపయోగిస్తోందని దాలిన్ అభిప్రాయపడ్డారు. విదేశీ పౌరులను ఇతర ప్రభుత్వాలపై ఒత్తిడి తెచ్చేందుకు ఉపయోగించుకోవడమే ఈ ధోరణిలోని అసలు ఆందోళనకర అంశమని పేర్కొన్నారు.

ట్రైన్ టికెట్ ఒకటే - కానీ దేశమంతా తిరగొచ్చు

ఒక టికెట్, రావడానికి మరో టికెట్, ఇతర ప్రదేశాలకు వెళ్తే ఇంకో టికెట్ బుక్ చేసుకుంటాం. ఇది అందరికి తెలిసిన విషయమే. కానీ ఇండియన్ రైల్వే అందిస్తోన్న సర్క్యులర్ జర్నీ టికెట్ గురించి మీకు తెలుసా? ఎందుకంటే ఈ టికెట్ ద్వారా ఏకంగా 56 రోజుల పాటు రైలులో ప్రయాణించవచ్చు. అసలేంటి ఈ టికెట్? దీనిని ఎలా బుక్ చేసుకోవాలి? అనే వివరాలను తెలుసుకోవాలంటే ఈ స్టోరీ చదవాల్సిందే. విహార యాత్రలు, తీర్థ యాత్రలతో పాటు వివిధ పర్యాటక ప్రదేశాలను సందర్శించేందుకు సర్క్యులర్ జర్నీ టికెట్ సౌకర్యవంతంగా ఉంటుంది. ఈ విధానం ఎప్పటి నుంచో అందుబాటులో ఉంది. కానీ ఈ విషయం చాలా మందికి తెలియదు. ఈ టికెట్ కోసం రైల్వే రిజర్వేషన్ కార్యాలయంలో సిబ్బందిని సంప్రదించాలి. ఎంపిక చేసుకునే స్టేషన్ నుంచి ప్రయాణం ప్రారంభించి తిరిగి అదే స్టేషన్‌లో ముగిసేలా ఈ టికెట్‌ను రైల్వే శాఖ జారీ చేస్తుంది. ఉదాహరణకు మీరు విజయవాడ నుంచి బయల్దేరి విశాఖపట్నం, భువనేశ్వర్ మీదుగా హౌరా, గయ, వారణాసి, ప్రయాగ్‌రాజ్ తదితర ప్రాంతాలు సందర్శించి తిరిగి విజయవాడ చేరుకోవచ్చు. పండగల నేపథ్యంలో ప్రయాణాలు ఎక్కువగా చేసేవారు, టూర్లకు వెళ్లాలనుకున్నవారు ఈ అవకాశాన్ని వినియోగించుకోచ్చని రైల్వే కమర్షియల్ అధికారులు సూచించారు. మరోవైపు వేర్వేరు ప్రాంతాలకు టికెట్లు కొనుగోలు చేయడం కంటే ఈ సర్క్యులర్ టికెట్ ధర తక్కువగా ఉంటుంది. బుకింగ్ సమయంలో గమ్యం, ప్రయాణం ఆధారంగా టికెట్ ధర ఉంటుంది. ప్రయాణంలో ఎనిమిది నగరాలు, స్టేషన్లలో ఎక్కొచ్చు, దిగొచ్చు. గరిష్ఠంగా వేర్వేరు స్టేషన్ల వద్ద ఆగుతూ తిరిగి బయల్దేరిన స్టేషన్‌కే చేరుకోవచ్చు. ప్రయాణంలో అవసరానికి తగ్గట్టుగా వేర్వేరు రైళ్లు మారొచ్చు. ప్రయాణించే దూరాన్ని బట్టి రోజులను లెక్కిస్తారు. సగటున రోజుకు 400 కిలోమీటర్ల ప్రయాణం, ప్రయాణించని రోజులకు 200 కిలోమీటర్ల లెక్కన పరిగణిస్తారు. 56 రోజుల వరకు చెల్లుతుంది : సీనియర్ సిటిజన్లకు కనిష్ఠంగా 1000 కిలోమీటర్ల వరకు నిబంధనల ప్రకారం రాయితీలు వర్తిస్తాయి. రైల్వే నిబంధనల ప్రకారం సర్క్యులర్ జర్నీ 56 రోజుల వరకు చెల్లుతుంది. అన్ని తరగతుల్లో టికెట్లు లభ్యమవుతాయి. వ్యక్తిగత ప్రయాణికులు లేదా గ్రూపులుగా ప్రయాణించే వారు దీనిని తీసుకోవచ్చు.

రాహుల్ గాంధీ హామీలన్నీ గాలి మాటలే

మంత్రి బండి సంజయ్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రాహుల్ గాంధీ నోట పలికేవన్నీ గాలి మాటలేనని ఆయన విమర్శించారు. గిగ్ వర్కర్లకు ఆరోగ్య భద్రత కల్పిస్తామని రాహుల్ గాంధీ చెప్పడం పెద్ద జోక్ అని ఎద్దేవా చేశారు. శనివారం హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడిన బండి సంజయ్, కాంగ్రెస్ పార్టీ తీరుపై నిప్పులు చెరిగారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీలు ఇప్పటివరకు గాలి మూటలుగానే మిగిలిపోయిన మాట వాస్తవం కాదా? అని బండి సంజయ్ ప్రశ్నించారు. గతంలో కాంగ్రెస్ ఇచ్చిన వరంగల్, కామారెడ్డి డిక్లరేషన్‌ల అమలు ఏమైందో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. గత హామీలను నెరవేర్చకుండా పక్కనపెట్టేసి, ఇప్పుడు కొత్తగా మరో హామీ ఇవ్వడం ప్రజలను తప్పుదోవ పట్టించడమేనని ఆరోపించారు. రాష్ట్రంలో ఇప్పటికే ఉన్న ఆరోగ్యశ్రీ పథకానికి నిధులు సరిగ్గా కేటాయించకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని బండి సంజయ్ ఆరోపించారు.

కోస్తాంధ్రకు తుపాను హెచ్చరిక.. 18 నుంచి భారీ వర్షాలు!

మొదటి పేజి తరువాయి

మరింత బలపడుతూ కోస్తాంధ్ర, ఒడిశా తీరాల వైపు కదులుతోంది. ఇది రానున్న 48 గంటల్లో తుపానుగా మారే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) వెల్లడించింది. దీని ప్రభావంతో నవంబర్ 18, 19 తేదీల్లో కోస్తాంధ్ర, ఒడిశా తీర ప్రాంతాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది. ఈ నేపథ్యంలో అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. ఆగ్నేయ బంగాళాఖాతంలో, అండమాన్ సముద్రానికి ఆనుకుని ఏర్పడిన ఉపరితల ఆవర్తనం కారణంగా ఈ అల్పపీడనం కేంద్రీకృతమైంది. ఇది వాయవ్య దిశగా ప్రయాణిస్తూ నవంబర్ 15వ తేదీ ఉదయానికి వాయుగుండంగా, ఆ తర్వాత మరింత తీవ్రమై నవంబర్ 16 సాయంత్రం నాటికి మధ్య బంగాళాఖాతంలో తుపానుగా రూపాంతరం చెందుతుందని ఐఎండీ అధికారులు అంచనా



వేస్తున్నారు. ఈ వ్యవస్థ కారణంగా అండమాన్ నికోబార్ దీవుల్లో నవంబర్ 16 వరకు భారీ వర్షాలు కొనసాగుతాయని తెలిపారు.

మత్స్యకారులకు తీవ్ర హెచ్చరికలు

తుపాను నేపథ్యంలో సముద్రం అల్లకల్లోలంగా ఉంటుందని, అలల ఉద్ధృతి తీవ్రంగా ఉంటుందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఇప్పటికే వేటకు వెళ్లిన మత్స్యకారులు నవంబర్ 15వ తేదీలోగా సురక్షితంగా తీరానికి తిరిగి రావాలని స్పష్టం చేసింది. అలాగే, మత్స్యకారులు తదుపరి ఆదేశాలు వచ్చేవరకు సముద్రంలోకి వెళ్లరాదని కఠిన హెచ్చరికలు జారీ చేసింది. ముఖ్యంగా నవంబర్ 17 వరకు అండమాన్ సముద్రంలోకి, నవంబర్ 15 నుంచి 18 వరకు ఆగ్నేయ బంగాళాఖాతంలోకి, నవంబర్ 16 నుంచి 19 వరకు మధ్య బంగాళాఖాతంలోకి వేటకు వెళ్లడం అత్యంత ప్రమాదకరమని అధికారులు సూచించారు. ఇటీవలే 'అర్నాబ్', 'మురసు' తుపానులు ఆంధ్రప్రదేశ్, ఒడిశా సహా పలు రాష్ట్రాల్లో తీవ్ర నష్టాన్ని సృష్టించిన విషయం తెలిసిందే. ఈ అనుభవాల దృష్ట్యా తాజా హెచ్చరికలను తీవ్రంగా పరిగణించి, తీరప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ప్రభుత్వ సూచనలను పాటించాలని అధికారులు విజ్ఞప్తి చేస్తున్నారు.

కాకినాడ మేయర్ పీఠంపై ఉత్కంఠ.. వైసీపీ అభ్యర్థి ఖరారు..

మొదటి పేజి తరువాయి

అమరావతి : రాష్ట్రంలో స్థానిక ఎన్నికల సందడి కొనసాగుతుండగా, అందరి దృష్టి ఇప్పుడు కాకినాడ కార్పొరేషన్‌పై కేంద్రీకృతమైంది. ఈ నెల 26న పోలింగ్ జరగనున్న ఈ ఎన్నికలు అధికార, ప్రతిపక్షాలకు ప్రతిష్ఠాత్మకంగా మారాయి. ఓవైపు వైసీపీ వ్యూహాత్మకంగా తమ మేయర్ అభ్యర్థిని ప్రకటించి ప్రచారంలోకి దూకాలని చూస్తుండగా, మరోవైపు కూటమిలో భాగమైన జనసేన పార్టీలో అభ్యర్థి ఎంపికపై తీవ్ర కసరత్తు జరుగుతోంది. ఈ పరిణామాలు కాకినాడ రాజకీయాల్లో తీవ్ర ఉత్కంఠను రేపుతున్నాయి. కాకినాడ మేయర్ పీఠాన్ని ఎలాగైనా కైవసం చేసుకోవాలని లక్ష్యంగా పెట్టుకున్న వైసీపీ, ఆ దిశగా వేగంగా పావులు కదిపింది. నగరానికి చెందిన ప్రముఖ వైద్య నిపుణుడు డాక్టర్ కాద వెంకటరమణ తన కుటుంబంతో సహా మాజీ ముఖ్యమంత్రి జగన్ సమక్షంలో పార్టీలో చేరారు. ఇదే అదనుగా, ఆయన కుటుంబానికి చెందిన కాద సత్యశ్రీని కాకినాడ వైసీపీ మేయర్ అభ్యర్థిగా జగన్ ప్రకటించారు. నగరంలో మంచి పేరున్న వైద్యుల కుటుంబం కావడం, సామాజిక సమీకరణాల్లో భాగంగా బలమైన శెట్టి బలిజ వర్గానికి చెందిన వ్యక్తికి అవకాశం ఇవ్వడంతో వైసీపీ కొత్త రాజకీయ లెక్కలకు తెరతీసింది. దీంతో వార్డు అభ్యర్థులు కూడా నామినేషన్లకు సిద్ధమవుతున్నారు. మరోవైపు, కూటమి పొత్తుల్లో భాగంగా కాకినాడ మేయర్ స్థానం జనసేన పార్టీకి దక్కింది. అయితే, పార్టీ నుంచి ఎవరు బరిలోకి దిగుతారనే దానిపై ఇంకా స్పష్టత రాలేదు. ప్రస్తుతం జనసేన తరఫున గుత్తుల వెంకట శుభ, చొల్లంగి సుబ్బలక్ష్మి, కడలి ఈశ్వరి పేర్లు ప్రధానంగా వినిపిస్తున్నాయి. అయితే, కాకినాడ మేయర్ పదవిని తీసుకోవాలా? లేక దానికి బదులుగా తూర్పు గోదావరి జిల్లా పరిషత్ ఛైర్మన్ పదవికి మారాలా? అనే దానిపై జనసేన పార్టీలో అంతర్గతంగా చర్చ జరుగుతున్నట్లు సమాచారం. కాకినాడను తమ కంచుకోటగా భావించే జనసేన, ఈ ఎన్నికల్లో గెలుపుపై ధీమా వ్యక్తం చేస్తోంది. తొలి విడత మున్సిపల్ ఎన్నికల్లో కూటమి ప్రభంజనం సృష్టించిన నేపథ్యంలో, కాకినాడ కార్పొరేషన్‌ను గెలవడం వైసీపీకి అత్యంత కీలకంగా



మారింది. అదే సమయంలో తమ పట్టు నిలుపుకోవాలని కూటమి భావిస్తోంది. ఇటీవల కార్పొరేషన్‌లో విలీనమైన ఆరు కొత్త పంచాయతీల ఓటర్లు ఈ ఎన్నికల్లో నిర్ణయాత్మక పాత్ర పోషించనున్నారు. ఈ నేపథ్యంలో ఇరుపక్షాల వ్యూహ ప్రతివ్యూహాలతో కాకినాడ మేయర్ ఎన్నికల పోరు రసవత్తరంగా మారింది.

రాజకీయాల్లో పోటీ.. అభివృద్ధిలో సహకారం: మోదీతో సాన్నిహిత్యంపై డీకే శివకుమార్

మొదటి పేజి తరువాయి

బెంగళూరులో శుక్రవారం పింక్‌లైన్ మెట్రో ప్రారంభోత్సవం సహా పలు కార్యక్రమాల్లో మోదీతో శివకుమార్ సరదాగా మాట్లాడటం, సన్నిహితంగా మెలగడం రాజకీయ వర్గాల్లో చర్చకు దారితీసింది. దీనిపై శనివారం మీడియాతో మాట్లాడిన ఆయన.. ఆ సందర్భాలను ఎవరికి నచ్చినట్లు వారు అర్థం చేసుకోవచ్చని అన్నారు. ప్రజాప్రతినిధిగా రాష్ట్ర ప్రయోజనాల కోసం కేంద్రం దృష్టికి తీసుకెళ్లాల్సిన అంశాలను ప్రస్తావించానని తెలిపారు. మేకెదాటు ప్రాజెక్టుకు అవసరమైన అనుమతులు ఇప్పించాలని మోదీని కోరినట్లు శివకుమార్ వెల్లడించారు. ఈ ప్రాజెక్టుకు సుప్రీంకోర్టు ఆమోదం తెలిపిందని, రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీలు అఖిలపక్ష బృందంతో ఢిల్లీ వెళ్లేందుకు అంగీకరించాయని చెప్పారు. అటవీ, పర్యావరణ అనుమతులు సహా పెండింగ్‌లో ఉన్న అంశాలను పరిష్కరించాలని ప్రధానిని కోరినట్లు తెలిపారు. కస్తూరిరంగన్ నివేదికను



తిరస్కరించాలని, మెట్రో ప్రాజెక్టు సమస్యల పరిష్కారానికి సాంకేతిక కమిటీ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేసినట్లు చెప్పారు. మెట్రో ప్రాజెక్టు వ్యయంలో రాష్ట్రానికి సమాన వాటా ఇవ్వాలని, బెంగళూరులో 500 కిలోమీటర్ల మేర మెట్రో మార్గాల లక్ష్యాన్ని చేరుకునేందుకు పెండింగ్ అంశాలను త్వరగా పరిష్కరించాలని కోరినట్లు వివరించారు. డబుల్ డెక్కర్ ఫ్లైఓవర్ల నిర్మాణంపైనా మోదీతో చర్చించినట్లు చెప్పారు. బెంగళూరు అభివృద్ధి శాఖ మంత్రి కృష్ణ బైరేగౌడతో కలిసి నగర అవసరాలను ప్రధానికి వివరించామన్నారు. ఇతర ప్రాంతాల్లో రహదారులు 18-20 శాతం మేర ఉంటే బెంగళూరులో ఆ వాటా 8 శాతమేనని తెలిపారు. భూసేకరణకు చదరపు అడుగుకు సుమారు రూ.50 వేల పరిహారం చెల్లించాల్సి వస్తోందని, అయినా ఫ్లైఓవర్ల నిర్మాణ వ్యయంలో రాష్ట్రం వాటా భరించేందుకు సిద్ధంగా ఉందని వెల్లడించారు. రాష్ట్ర డిమాండ్లపై అఖిలపక్ష బృందంతో ఢిల్లీకి వెళతానని పునరుద్ఘాటించారు. ఫోన్ ట్యాపింగ్ ఆరోపణలపై పూర్తి నివేదిక తీసుకున్న తర్వాత స్పందిస్తానని చెప్పారు. బెలగావిలోని సువర్ణ విధానసౌధ విద్యుత్ బిల్లుల బకాయిలపై మాట్లాడుతూ.. ఉచిత విద్యుత్ అందుకుంటున్న రైతుల బిల్లులూ పెరిగాయని వివరించారు. వాటి మొత్తం రూ.20 వేల కోట్ల నుంచి రూ.30 వేల కోట్లకు చేరిందన్నారు. కరవు కారణంగా రైతులు నీటి ట్యాంకులు నింపేందుకు ఎక్కువ విద్యుత్ వినియోగిస్తున్నారని, పరిస్థితిని సరిదిద్దేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

అంతరిక్ష రంగంలో ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే కీలక గమ్యస్థానంగా తీర్చిదిద్దుతాం

మొదటి పేజి తరువాయి

లక్ష్యంగా పెట్టుకున్నట్లు లోకేశ్ తెలిపారు. వీటి ద్వారా రాకెట్ తయారీ, ప్రయోగాలకు అవసరమైన సహకారం అందుతుందన్నారు. హారిజాంటల్ ఇంటిగ్రేషన్‌లో విద్యాసంస్థలు, పరిశ్రమల మధ్య సమన్వయం కీలకమని చెప్పారు. అకడమిక్ కరిక్యులమ్‌ను ఆధునీకరించడం, పరిశోధనలకు ప్రాధాన్యం ఇవ్వడం అవసరమన్నారు. పరీక్షలు, సర్టిఫికేషన్ సదుపాయాల కోసం సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లను అభివృద్ధి చేయాలని వివరించారు. ఇప్పటికే ఇంధన రంగంలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటుకు ఐఐటీ తిరుపతితో కలిసి పనిచేస్తున్నామని తెలిపారు. ఆ ప్రాంతంలో ఇంగాట్, సోలార్, వేఫర్, సెల్ తయారీ సంస్థలు ఏర్పాటవుతున్నాయని చెప్పారు. అంతరిక్ష రంగానికి బలమైన పారిశ్రామిక పునాది : అంతరిక్ష పరిశ్రమలన్నింటినీ ఒకే వ్యవస్థలో అనుసంధానించే సమగ్ర విధానం దేశానికి అవసరమని మంత్రి లోకేశ్ అభిప్రాయపడ్డారు. స్పేస్ సిటీ అభివృద్ధికి కేంద్రం విధానపరమైన మార్గదర్శకాలు రూపొందించాలని సూచించారు. అనంతరం రాష్ట్రాలు వేగంగా ముందుకెళ్లి స్పేరూట్ వంటి సంస్థలతో పాటు విడిభాగాల తయారీదారులు, సరఫరాదారులను ఆకర్షించాలని చెప్పారు. ఈ రంగంలో సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు విస్తృత అవకాశాలున్నాయని వివరించారు. ఇటీవల రాకెట్‌కు అవసరమైన షీల్డ్ తయారుచేసే ఒక ఎంఎస్ఎంఈ సంస్థను కలిశానని తెలిపారు. ఇలాంటి సంస్థలన్నింటినీ ఒకే ఎకోసిస్టమ్‌లోకి తీసుకురావడం ద్వారా అంతరిక్ష రంగానికి బలమైన పారిశ్రామిక పునాది ఏర్పడుతుందని చెప్పారు. ఏపీకి ప్రధాన బలం వేగంగా పనులు పూర్తి : కేంద్రంలోనూ, రాష్ట్రంలోనూ ఎన్డీయే భాగస్వామ్య ప్రభుత్వాలు ఉండటం ఏపీకి అనుకూలమని లోకేశ్ తెలిపారు. రాష్ట్ర, దేశ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని విధానాల్లో సానుకూల మార్పులకు కృషి చేసే అవకాశం ఉందన్నారు. ఇతర రాష్ట్రాలతో పోలిస్తే ఏపీకి ఉన్న ప్రధాన బలం పనులను వేగంగా పూర్తి చేయడమేనని స్పష్టం చేశారు. యువత కెరీర్ అవకాశాల కోసం ఎదురుచూస్తోందని వారికి పరిశ్రమల ద్వారా అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రపంచ అంతరిక్ష రంగంలో పాశ్చాత్య దేశాలు, చైనా ప్రయోగ వ్యయాన్ని తగ్గిస్తున్న తీరును పరిశీలించాలని సూచించారు. అంతరిక్ష ప్రయోగాల ఖర్చును గణనీయంగా తగ్గించేందుకు ప్రైవేటు రంగం, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి వ్యూహాన్ని రూపొందించాలన్నారు. ఇది ఈ రంగం మధ్యకాలిక, దీర్ఘకాలిక అభివృద్ధికి కీలకమని వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ స్పేస్ పాలసీ 4.0 : కేవలం ప్రోత్సాహకాలతో అంతరిక్ష రంగంలో బలమైన ఎకోసిస్టమ్‌ను నిర్మించలేమని లోకేశ్ తెలిపారు. విధానపరమైన స్పష్టతతో పాటు నాయకత్వం కలిగినవారు,



పారిశ్రామికవేత్తలు, విద్యాసంస్థలు, పెట్టుబడిదారులను ఒకే వేదికపైకి తీసుకురావాలని చెప్పారు. వీరందరి మధ్య సమన్వయం ఏర్పడినప్పుడే పరిశ్రమ అభివృద్ధి చెందుతుందని వివరించారు. ఆంధ్రప్రదేశ్ స్పేస్ పాలసీ 4.0, ప్రతిపాదిత తిరుపతి స్పేస్ సిటీ ద్వారా అంతరిక్ష, ఏరోస్పేస్ పరిశ్రమలకు రాష్ట్రాన్ని కీలక కేంద్రంగా తీర్చిదిద్దే ప్రయత్నం జరుగుతోందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఒక లక్ష్యాన్ని నిర్దేశిస్తే దాన్ని సాకారం చేయడం తమ బాధ్యతని లోకేశ్ స్పష్టం చేశారు. ఈ చర్చలో ఇస్రో ఆస్ట్రోనాట్ ఎయిర్ కమోడోర్ ప్రశాంతి బి.నాయర్, అగ్నికుల్ సహ వ్యవస్థాపకుడు శ్రీనాథ్ రవిచంద్రన్, ఐఐటీ తిరుపతి డైరెక్టర్ ప్రొఫెసర్ కే.ఎన్.సత్యనారాయణ, గెలాక్స్‌ఐ సీఈవో సుయాష్ సింగ్, స్పేరూట్ ఏరోస్పేస్ ప్రతినిధి డాకా నాగ భరత్ పాల్గొన్నారు.

హసీనాను అలా తీసుకెళ్లాల్సిందే'- బంగ్లాదేశ్ కు భారత్ కీలక షరతులు!

షేక్ హసీనాను బంగ్లాదేశ్‌కు పంపేందుకు భారత్ షరతులు విధించింది. భద్రత, న్యాయ విచారణకు హామీ ఇవ్వాల్సిందే అని స్పష్టం చేసింది.

బంగ్లాదేశ్ రాజకీయాల్లో మరో కీలక పరిణామానికి రంగం సిద్ధమవుతోందా? మాజీ ప్రధానమంత్రి షేక్ హసీనా స్వదేశానికి తిరిగి వెళ్లేందుకు మార్గం సుగమం అవుతోందా? రెండేళ్లకు పైగా భారత్ లో ఉంటున్న హసీనా డిసెంబరులో బంగ్లాదేశ్‌కు తిరిగొస్తానని ప్రకటించారు. అయితే ఆమె తిరుగు ప్రయాణానికి భారత్ కొన్ని కీలక షరతులు విధించినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా హసీనా ప్రాణాలకు రక్షణ, న్యాయపరమైన హక్కులకు భరోసా కల్పించాలని భారత్ భావిస్తున్నట్లు బీబీసీ బంగ్లా ప్రత్యేక కథనం వెల్లడించింది. ఈ విషయంలో బంగ్లాదేశ్ ప్రభుత్వం నుంచి స్పష్టమైన హామీలు వచ్చిన తర్వాతే తదుపరి అడుగులు పడే అవకాశముందని తెలిపింది.

రెండు ప్రధాన షరతులు

హసీనా తిరుగు ప్రయాణానికి సంబంధించి భారత్ రెండు ప్రధాన అంశాలపై హామీలు కోరుతున్నట్లు బీబీసీ బంగ్లా తన కథనంలో వెల్లడించింది. హసీనా 2024లో బంగ్లాదేశ్ సైనిక విమానంలో భారత్‌కు చేరుకున్న నేపథ్యంలో, తిరిగి స్వదేశానికి వెళ్లే ప్రక్రియలోనూ ఆ దేశ సైన్యమే కీలక బాధ్యత తీసుకోవాలని భారత్ భావిస్తున్నట్లు సమాచారం. ఇందుకోసం బంగ్లాదేశ్ సైనిక విమానాన్ని ఢిల్లీకి పంపి ఆమెను తీసుకెళ్లడం లేదా నిర్ణయించిన సరిహద్దు ప్రాంతంలో సైనిక అధికారులు ఆమెను స్వీకరించడం వంటి ప్రత్యామ్నాయాలను పరిశీలిస్తున్నట్లు నివేదిక పేర్కొంది. అవసరమైన

ప్రజా న్యూస్ నెట్‌వర్క్
నిజం.. సమాజం.. ప్రజా కోసం.. తెలుగు దినపత్రిక

నెహ్రూ వేసిన అభివృద్ధి పునాదులే నేడు దేశానికి మహావృక్షాలుగా నిలిచాయి

- దేశ నిర్మాణానికి బలమైన పునాదులు వేసిన మహానేత పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి

- సంగారెడ్డిలో ఘనంగా నెహ్రూ జయంతి వేడుకలు



(సంగారెడ్డి మండలం) నవంబర్ 14 ప్రజా న్యూస్ నెట్వర్క్ ప్రతినిధి సంతోష్ కుమార్..

స్వాతంత్ర్యం అనంతరం ఎన్నో సవాళ్లతో కూడిన పరిస్థితుల్లో ఉన్న భారతదేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించి, దేశ నిర్మాణానికి బలమైన పునాదులు వేసిన మహానేత భారతదేశ తొలి ప్రధానమంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ అని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి కొనియాడారు.నెహ్రూ జయంతి సందర్భంగా సంగారెడ్డి పట్టణంలోని ఐబీ జంక్షన్ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జగ్గారెడ్డి, టీజీఐఐసీ మాజీ చైర్‌పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి పాల్గొని నెహ్రూ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ.. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన సమయంలో ఆహార కొరత, పారిశ్రామిక వెనుకబాటుతనం, మౌలిక సదుపాయాల కొరత వంటి అనేక సమస్యలు ఉన్నప్పటికీ, నెహ్రూ దూరదృష్టితో దేశ అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా కృషి చేశారని తెలిపారు. వ్యవసాయం, సాగునీరు, పరిశ్రమలు, విద్య, సాంకేతిక రంగాలకు ప్రాధాన్యతనిస్తూ దేశ భవిష్యత్తుకు అవసరమైన పునాదులు వేశారని పేర్కొన్నారు. నాగార్జునసాగర్ వంటి భారీ సాగునీటి ప్రాజెక్టులు, ఐఐటీలు, ఉన్నత విద్యాసంస్థల ఏర్పాటుతో దేశ ప్రగతికి బాటలు వేశారని అన్నారు.దేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేయడంతో పాటు ఎన్నికల ప్రక్రియను పటిష్టంగా కొనసాగించేందుకు నెహ్రూ విశేష కృషి చేశారని జగ్గారెడ్డి అన్నారు. రాజ్యాంగ విలువలను గౌరవిస్తూ శాసన, న్యాయ వ్యవస్థల బలోపేతానికి ప్రాధాన్యత ఇచ్చారని, బలహీన వర్గాల సంక్షేమం, సామాజిక న్యాయం కోసం కృషి చేసిన గొప్ప నాయకుడని కొనియాడారు.నెహ్రూ అనంతరం ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీలు ప్రధానమంత్రులుగా దేశ అభివృద్ధికి ఎన్నో కీలక నిర్ణయాలు తీసుకున్నారని గుర్తుచేశారు. సోనియాగాంధీకి రెండుసార్లు ప్రధానమంత్రి అయ్యే అవకాశం వచ్చినప్పటికీ పదవిని స్వీకరించకుండా దేశ సేవకే ప్రాధాన్యత ఇచ్చారని పేర్కొన్నారు. నెహ్రూగాంధీ కుటుంబం దేశం కోసం చేసిన సేవలు, త్యాగాలు, బలిదానాలు భారత చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని అన్నారు.ముఖ్యంగా సంగారెడ్డి, మెదక్ ప్రాంతాల పారిశ్రామిక అభివృద్ధిలో నెహ్రూగాంధీ కుటుంబం పాత్ర ఎంతో కీలకమైందని జగ్గారెడ్డి తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వాల హయాంలో ఏర్పాటైన ఓడీఎఫ్, బీఈఎల్, బీడీఎల్ వంటి ప్రతిష్టాత్మక పరిశ్రమలు ఈ ప్రాంతానికి పారిశ్రామిక గుర్తింపును తీసుకురావడమే కాకుండా వేలాది మందికి ఉపాధి అవకాశాలు కల్పించాయని వివరించారు. సింగూరు, మంజీర ప్రాజెక్టుల ద్వారా ఈ ప్రాంత ప్రజలకు తాగునీరు, సాగునీటి సౌకర్యాలు అందుబాటులోకి వచ్చాయని పేర్కొన్నారు.

నెహ్రూ, ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీలు నాడు దేశ అభివృద్ధి కోసం నాటిన విత్తనాలే నేడు మహావృక్షాలుగా ఎదిగి ప్రజలకు నీడను, ఫలాలను అందిస్తున్నాయని జగ్గారెడ్డి అభివర్ణించారు. ఆనాడు వారు ఏర్పాటు చేసిన పరిశ్రమలు, విద్యాసంస్థలు, సాగునీటి ప్రాజెక్టుల ఫలాలను నేటికీ దేశ ప్రజలు, ముఖ్యంగా సంగారెడ్డిమెదక్ ప్రాంత ప్రజలు అనుభవిస్తున్నారని అన్నారు.దేశ నిర్మాణంలో నెహ్రూగాంధీ కుటుంబం అందించిన సేవలను, చేసిన త్యాగాలను భావితరాలకు తెలియజేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని జగ్గారెడ్డి పేర్కొన్నారు. దేశ అభివృద్ధికి పునాదులు వేసిన మహానేత పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

నిడమనూరు గ్రామ పంచాయతీలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు!



నిడమనూరు మండలం నవంబర్ 14 (ప్రజా న్యూస్ నెట్వర్క్ పి వెంకటయ్య)

బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారంరోజు న నిడమనూరు గ్రామ పంచాయతీ కార్యాలయంలో వేడుకలను ఎంతో ఉత్సాహంగా నిర్వహించడం జరిగింది. పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ గారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించాము.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు: సర్పంచ్: శేషరాజు సంధ్య శ్రీనివాస్,

ఉప సర్పంచ్: మేడ రజిత ఇంద్రారెడ్డి, వార్డ్ మెంబర్: కమ్మల గిరి,

సెక్రటరీలు: నరసింహ చారి, రామలింగయ్య, శోభారాణి, పాఠశాల బాలబాలికలు మరియు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. నేటి బాలలే రేపటి పౌరులు! చిన్నారులందరికీ బాలల దినోత్సవ శుభాకాంక్షలు!

శాంతినికేతన్ లో బాలల దినోత్సవం నేటి బాలలే రేపటి దేశోద్ధారకులు

మాలి పటేల్ ప్రభు ప్రైవేట్ పాఠశాల యాజమాన్యం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి

(సంగారెడ్డి మండలం) నవంబర్ 14 ప్రజా న్యూస్ నెట్వర్క్ ప్రతినిధి సంతోష్ కుమార్..

భారత మాజీ ప్రధానమంత్రి పండిత్ జవహర్‌లాల్ నెహ్రూ గారి జయంతిని పురస్కరించుకొని నేడు సదాశివపేట పట్టణంలోని శాంతినికేతన్ విద్యాలయం లో బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది పండిత్ జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి పూజా కార్యక్రమం నిర్వహించి అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాల సంఘం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మాలిపటేల్ ప్రభు గారు మాట్లాడుతూ నేటి బాలలే రేపటి దేశోద్ధారకులు కాబట్టి చిన్నతనంలోనే మంచి విద్యాబుద్ధులు అభ్యసించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఉత్తమ విద్యార్థులుగా సదాశివపేట కు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని అన్నారు భారత మొట్టమొదటి ప్రధానమంత్రి పండిత్ జవహర్‌లాల్ నెహ్రూ గారికి బాలల అంటే చాలా ఇష్టం కాబట్టి ఆయన జన్మదినం రోజు భారత ప్రభుత్వం బాలల దినోత్సవం గా జరుపుతుంది కాబట్టి ఈరోజు శాంతినికేతన్ పాఠశాల యందు బాలల దినోత్సవం ఇంత ఘనంగా నిర్వహించడం సంతోషకరం. పండిత్ జవహర్‌లాల్ నెహ్రూ గారు ఉన్నత కుటుంబంలో జన్మించినప్పటికీ కూడా సామాన్య పౌరుడిలా భారత దేశ స్వాతంత్ర కోసం పోరాడినటువంటి మహానుభావుడు అని అన్నారు పండిత్ జవహర్‌లాల్ నెహ్రూ గారి జీవితం నుండి ఉన్నత విద్యార్థులుగా ఎదగడానికి నేర్చుకోవాల్సినటువంటి చాలా ఘట్టాలు ఉన్నాయి కాబట్టి నెహ్రూ లాంటి మహనీయుల పుస్తకాలు చదువుకొని తెలుసుకోవాలని అన్నారు. ముఖ్యంగా విద్యార్థులతో తెలియజేయునది ఏమనగా మొక్కై వంగనిదె మానై వంగునా సామెత ప్రకారం బాల్యంలోనే ప్రతి చిన్నారి ఒక గోల్ తో తన జీవిత లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని విద్యను అభ్యసించి గోల్డ్ రీచ్ అయ్యేందుకు కృషి చేయాలి అప్పుడే మీ తల్లిదండ్రులు ఉపాధ్యాయులు సంతోషపడతారని అన్నారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు ఉపన్యాసాలు, దేశభక్తి గీతాలు ఆలపించిన విద్యార్థులకు ప్రత్యక్ష ప్రశంస పత్రాలు బహుమతులు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ శ్రీమతి



మాలి పటేల్ అరవిందశ్రీ ప్రిన్సిపాల్ సుప్రియ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు..

మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్సీ శంకర్ నాయక్

కుటుంబ సభ్యులకు 5000 రూపాయల ఆర్థిక సహాయం అందజేత



మిర్యాలగూడ నవంబర్ 14 (ప్రజా న్యూస్ నెట్వర్క్ పి వెంకటయ్య)

వేములపల్లి మండల కేంద్రానికి చెందిన బొంగర్ల నాగమ్మ (భర్త సత్తయ్య) గత కొంతకాలంగ అనారోగ్య సమస్యలతో బాధపడుతూ శనివారం ఉదయం మరణించడం జరిగింది. స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ మృతురాలి నివాసానికి చేరుకొని నాగమ్మ భౌతికకాయంపై పూలమాల వేసి నివాళులర్పించడం జరిగింది. అనంతరం వారి కుటుంబ సభ్యులకు 5000 రూపాయల ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.ఆయన వెంట వేములపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రేగటి రవీందర్ రెడ్డి గ్రామ స్థాయి నాయకులు మృతురాలి కుటుంబ సభ్యులు పాల్గొనడం జరిగింది.

బాలికల గురుకుల పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు..

డిస్ట్రిక్ట్ లెవెల్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్‌లో పాల్గొన్న ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ నవంబర్ 14 (ప్రజా న్యూస్ నెట్వర్క్ పి వెంకటయ్య)

మిర్యాలగూడ మండలం శ్రీనివాస్ నగర్‌లోని మహాత్మా జ్యోతిరావు ఫూలే బాలికల గురుకుల పాఠశాలలో నిర్వహిస్తున్న డిస్ట్రిక్ట్ లెవెల్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్‌లో ఈరోజు మిర్యాలగూడ శాసనసభ్యులు లిబత్తుల లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థినులతో కలిసి వేడుకలను ఘనంగా నిర్వహించారు... విద్యార్థినులకు చాక్లెట్లు, స్వీట్లు పంపిణీ చేసి బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ..అనంతరం స్పోర్ట్స్ మీట్‌లో భాగంగా విద్యార్థినులతో కలిసి వివిధ ఆటల్లో పాల్గొని వారిలో ఉత్సాహాన్ని నింపారు...ఈ సందర్భంగా ఎమ్మెల్యే బి ఎల్ ఆర్ విద్యార్థినులను అభినందిస్తూ,





చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని, క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, జట్టుగా పనిచేసే స్ఫూర్తిని పెంపొందిస్తాయని తెలిపారు. విద్యార్థినులు తమలోని ప్రతిభను వెలికితీసి ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు...ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ చిలుకూరి సుధా బాలకృష్ణ , వైస్ చైర్‌పర్సన్ గుడిపాటి శిరీష నవీన్ , కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

పెళ్లి కుమారుని వేడుకలలో పాల్గొన్న నూకల వేణుగోపాల్ రెడ్డి.

మిర్యాలగూడ నవంబర్ 14 (ప్రజా న్యూస్ నెట్వర్క్ పి వెంకటయ్య)

6 వ వార్డు కాంగ్రెస్ పార్టీ నాయకులు అగ్రిగోల్డ్ కాలనీ వాసులు వల్లపురెడ్డి శ్రీనివాస్ రెడ్డి-వసంత దంపతుల కుమారుడు భరత్ రెడ్డి పెళ్లి కుమారుడు కార్యక్రమంనకు హాజరై ఆశీర్వదించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు నూకల వేణు గోపాల్ రెడ్డి , జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు ముదిరెడ్డి నర్సిరెడ్డి,ఆరో వార్డు కౌన్సిలర్ అశోక్ నాయక్, ,16 వ వార్డు కౌన్సిలర్ బండి యాదగిరి రెడ్డి , , యూత్ కాంగ్రెస్ నాయకులు నాగు నాయక్ మరియు బి ఎల్ ఆర్ బ్రదర్స్ తదితరులు పాల్గొన్నారు.





ఐక్య పోరాటాల ద్వారానే హక్కుల సాధన

-కార్మికులను కంటికి రెప్పలా కాపాడుకునేది సిఐటియునే -పెన్నార్ ఇండస్ట్రీలో గెలుపు కార్మికులకే అంకితం

- సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు - బిఆర్టియు రాష్ట్ర అధ్యక్షులు రాంబాబుపై సీఐటీయూ విజయం

(సంగారెడ్డి మండలం) నవంబర్ 14 ప్రజా న్యూస్ నెట్వర్క్ ప్రతినిధి సంతోష్ కుమార్..

కార్మికులు ఐక్యంగా పోరాడితేనే హక్కులు రక్షించుకుంటామని, కార్మికులను కంటికి రెప్పలా కాపాడేది సీఐటీయూనే అని సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు అన్నారు. ఈరోజు హైదరాబాద్ రాష్ట్ర కార్యాలయంలో పెన్నార్ పరిశ్రమ కార్మికులు మర్యాద పూర్వకంగా కలిశారు.

ఈ సందర్భంగా చుక్క రాములు మాట్లాడుతూ సదాశివపేట ప్రాంతంలోని పెన్నార్ ఇండస్ట్రీస్ లో జరిగిన యూనియన్ గుర్తింపు ఎన్నికల్లో సిఐటియు హ్యాట్రిక్ విజయం సాధించడం హర్షనీయమన్నారు. మెరుగైన వేతన ఒప్పందాలు, కార్మికులకు సౌకర్యాల సాధన సీఐటీయూతోనే సాధ్యమన్నారు. కార్మికుల మధ్య అనేక కుట్రలు పని అడ్డదారిలో గెలవాలనుకున్న వారికి ఈ విజయం చెంప పెట్ట లాంటిదని అన్నారు. ఎల్లవేళలా కార్మికుల సంక్షేమానికి వారి హక్కుల సాధనకు పాటుపడేది ఒక సీఐటీయూ మాత్రమే అన్నారు. అబద్ధాలే తమ విజయాలుగా చెప్పుకుంటూ ఈ ఎన్నికల్లో ఎలాగైనా మేము గెలవాలని కలలుగన్న సిఐటియునే విశ్వసించారని తెలిపారు. ఈ హ్యాట్రిక్ విజయని అందించిన కార్మికులకు అభినందనలు తెలిపారు. ఈ విజయం కార్మికుల విజయంగా పేర్కొన్నారు. రానున్న కాలంలో సిఐటియు ఆధ్వర్యంలో మరిన్ని కార్మిక సంక్షేమ చర్యలకు ముందు ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జే. మల్లికార్జున్,



సీఐటీయూ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు యూనియన్ గౌర అధ్యక్షులు బి. మల్లేశం యూనియన్ అధ్యక్షులు వి. ప్రవీణ్ కుమార్ యూనియన్ నాయకులు నీలం మల్లేశం,కె. శ్రీనివాస్,జి.రవి, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు..

ప్రజా న్యూస్ నెట్‌వర్క్
నిజం.. సమాజం.. ప్రజా కోసం.. తెలుగు దినపత్రిక

15,నవంబర్ ఆదివారం 2026









వనస్థలిపురం పోలీసుల మెరుపు ఆపరేషన్

- ఇంటి దొంగతనాలకు పాల్పడిన నలుగురు నిందితుల అరెస్ట్ బంగారం, వజ్రాలు, వెండి, నగదు స్వాధీనం









హైదరాబాద్, నవంబర్ 14 (ప్రజా న్యూస్):

మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్ పరిధిలోని వనస్థలిపురం పోలీసులు ఇంటి దొంగతనాల కేసును ఛేదించి నలుగురు నిందితులను అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి బంగారు ఆభరణాలు, వజ్రాలు, వెండి వస్తువులతో పాటు సుమారు రూ.10 లక్షల నగదును స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న మొత్తం ఆస్తుల విలువ సుమారు రూ.50 లక్షలుగా ప్రెస్ నోట్‌లో పేర్కొన్నారు.

పండుగ వేళ ఇంటికి తాళం వేసి వెళ్లగా చోరీ

పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నవంబర్ 8వ తేదీన దీపావళి పండుగ సందర్భంగా వనస్థలిపురం, సచివాలయ నగర్‌లోని గణేష్ టెంపుల్ సమీపంలో నివసించే వికాష్ కుమార్ అగర్వాల్ కుటుంబ సభ్యులతో కలిసి దీపావళి పూజా కార్యక్రమాల కోసం ఇంటికి తాళం వేసి బయటకు వెళ్లారు.

రాత్రి సుమారు 8:30 గంటలకు తిరిగి ఇంటికి వచ్చేసరికి ప్రధాన ద్వారం తాళం పగులగొట్టి ఉండటాన్ని గుర్తించారు. ఇంట్లోని బంగారు ఆభరణాలు, వజ్రాలు, వెండి వస్తువులు, నగదు చోరీకి గురైనట్లు గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశారు.

పక్కా ప్రణాళికతో దొంగతనం

నిందితులు సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో ముందస్తు ప్రణాళిక ప్రకారం ఈ దొంగతనానికి పాల్పడినట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది. నిందితుల్లో ఒకరు ఆటోనగర్ ప్రాంతంలో సుమారు పదేళ్లుగా పనిచేస్తుండటంతో బాధితుడి ఇంటి పరిసరాలు, కుటుంబ సభ్యుల వివరాలపై అవగాహన కలిగి ఉన్నాడు.

దీపావళి రోజు ఇంట్లో ఎవరూ లేరని నిర్ధారించుకున్న అనంతరం ఇద్దరు నిందితులు ప్రధాన ద్వారం తాళాన్ని బలవంతంగా పగులగొట్టి ఇంట్లోకి ప్రవేశించారు. మరొకరు బయట నిఘా ఉంచగా, ఇంకొకరు బాధితుడు సెల్‌ఫోన్ ద్వారా సమాచారం అందించారు. అనంతరం ఇంట్లోని బంగారు ఆభరణాలు, వజ్రాలు, వెండి వస్తువులు, నగదును దొంగిలించినట్లు పోలీసులు వెల్లడించారు.

అనుమానాస్పదంగా తిరుగుతుండగా పట్టివేత

నవంబర్ 14వ తేదీ తెల్లవారుజామున 5 గంటల సమయంలో విశ్వసనీయ సమాచారం మేరకు వనస్థలిపురం పోలీసులు ఆటోనగర్‌లోని మోహన్ కాంత ప్రాంతంలో బైక్‌పై అనుమానాస్పదంగా తిరుగుతున్న నలుగురు నిందితులను గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. విచారణలో దీపావళి రోజున జరిగిన ఇంటి దొంగతనంలో వీరి ప్రమేయం ఉన్నట్లు వెల్లడైంది.

అరెస్టయిన నిందితుల వివరాలు

1. గురువల్లి చంద్రశేఖర్ (30) క్రేన్ ఆపరేటర్.
2. సిరిగిడి ప్రకాష్ (40) క్రేన్ డ్రైవర్.
3. ఏటబోయిన అరవింద్ (20) క్రేన్ హెల్పర్.
4. సంతోళ్ల బాలకృష్ణ (36) జేసీబీ డ్రైవర్.

స్వాధీనం చేసుకున్న సొత్తు

పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం:

- నాలుగు బంగారు గాజులు 110 గ్రాములు.
- మూడు బంగారు గొలుసులు 59 గ్రాములు.
- ఏడు బంగారు ఉంగరాలు 15 గ్రాములు.
- మొత్తం బంగారం 210 గ్రాములు.
- వజ్రాలు 13 గ్రాములు.
- వెండి వస్తువులు 540 గ్రాములు.
- నగదు సుమారు రూ.10 లక్షలు.

స్వాధీనం చేసుకున్న మొత్తం ఆస్తుల విలువ సుమారు రూ.50 లక్షలుగా ప్రెస్ నోట్‌లో పేర్కొన్నారు.

పోలీసు బృందానికి అభినందనలు

ఈ కేసును ఛేదించడంలో ఏసీపీ తాండ్ర కరుణాకర్ ఆధ్వర్యంలో సీఐ రవిబాబు, ఎస్ఐలు మల్లయ్య, రవి, ఏఎస్ఐ సత్యనారాయణ కీలక పాత్ర పోషించారు.వీరితో పాటు కానిస్టేబుళ్లు ప్రవీణ్, కొండల్, అప్పారావు, వెంకట్, లింగరాజు, మహేందర్, పీఎన్ కాయన్ తదితరులు దర్యాప్తులో పాల్గొని నిందితులను పట్టుకోవడంలో, చోరీకి గురైన సొత్తును స్వాధీనం చేసుకోవడంలో కీలకంగా వ్యవహరించారు.

నలుగురు నిందితులను అరెస్ట్ చేసి తదుపరి చట్టపరమైన చర్యలు చేపట్టినట్లు పోలీసులు వెల్లడించారు.

డి. భరత్ నాయక్
బీఎన్ రెడ్డి రిపోర్టర్
ప్రజా న్యూస్

రేవూరులో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

- బాల్యవివాహ రహిత గ్రామంగా రేవూరును తీర్చిదిద్దుతాం

- ప్రభుత్వ పాఠశాల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా



మేళ్లచెరువు మండలం, ప్రజా న్యూస్ నెట్‌వర్క్, షేక్ అబ్దుల్ రజాక్, జిల్లా ప్రతినిధి :

మేళ్లచెరువు మండలం రేవూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సర్పంచ్ జూనబోయిన గురవయ్య అధ్యక్షతన బాలసభ నిర్వహించి బాలల దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ రేవూరును బాల్యవివాహ రహిత గ్రామంగా తీర్చిదిద్దడంతో పాటు బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు కృషి చేస్తానని తెలిపారు. పాఠశాల సమస్యలను విద్యార్థులు తన దృష్టికి తీసుకురాగా వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. శిథిలావస్థలో ఉన్న పాఠశాల భవనం స్థానంలో నూతన భవన నిర్మాణం కోసం మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్తానన్నారు. విద్యార్థులు ప్రైవేటు పాఠశాలలకు వెళ్లకుండా గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఓరుగంటి దుర్గాభవాని, పాఠశాల కమిటీ చైర్మన్ మాధారమ్మ, పాలకవర్గ సభ్యులు, మండల విద్యాధికారి ఫాతిమా, ప్రధానోపాధ్యాయుడు షరీఫ్, ఉపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శి పచ్చిపాల వెంకటేశ్వర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించకపోతే ఏఐటీయూసీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతాం

- ప్రభుత్వ ఆసుపత్రి కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి ఏఐటీయూసీ నాయకులు అనిల్, మొయిన్

(సంగారెడ్డి మండలం) నవంబర్ 14 ప్రజా న్యూస్ నెట్వర్క్ ప్రతినిధి సంతోష్ కుమార్..

సదాశివపేట ప్రభుత్వ ఆసుపత్రుల్లో పనిచేస్తున్న పేషెంట్ కేర్, శానిటేషన్, సెక్యూరిటీ విభాగాల కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని ఏఐటీయూసీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సదాశివపేట ప్రభుత్వ ఆసుపత్రి ఎదుట కార్మికులు నిరసన ధర్నా నిర్వహించారు.

ఈ సందర్భంగా ఏఐటీయూసీ బ్రాంచ్ అధ్యక్షులు అనిల్, మొయిన్ సంయుక్తంగా మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆసుపత్రుల్లో పేషెంట్ కేర్, శానిటేషన్, సెక్యూరిటీ విభాగాల్లో పనిచేస్తున్న కార్మికులు ఎన్నో ఏళ్లుగా అహర్నిశలు శ్రమిస్తూ ప్రజలకు, రోగులకు నిరంతరం సేవలు అందిస్తున్నారని తెలిపారు. అయినప్పటికీ వారి శ్రమకు తగిన గుర్తింపు, న్యాయమైన వేతనాలు లభించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.రోజురోజుకు నిత్యావసర సరుకుల ధరలు, ఇంటి అద్దెలు, విద్య, వైద్యం తదితర ఖర్చులు విపరీతంగా పెరుగుతున్నప్పటికీ కార్మికుల వేతనాలు మాత్రం పెరగకపోవడంతో వారు తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. తక్కువ వేతనాలతో కుటుంబాలను పోషించుకోవడం కార్మికులకు భారంగా మారిందని అన్నారు.ప్రభుత్వ ఆసుపత్రుల్లో రోగులకు మెరుగైన సేవలు అందించడంలో కీలక పాత్ర పోషిస్తున్న ఈ కార్మికుల సంక్షేమాన్ని ప్రభుత్వం విస్మరించడం సరైంది కాదని వారు అన్నారు. కార్మికులకు పెరిగిన ధరలకు అనుగుణంగా న్యాయమైన వేతనాలు కల్పించడంతో పాటు, వారి దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం ఇకనైనా స్పందించి కార్మికుల సమస్యలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు. సమస్యలను పరిష్కరించకుండా నిర్లక్ష్యం చేస్తే రాబోయే రోజుల్లో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కార్మికులను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళనలు, ఉద్యమాలు చేపడతామని వారు హెచ్చరించారు. కార్మికుల హక్కుల సాధన కోసం ఏఐటీయూసీ నిరంతరం అండగా ఉంటుందని స్పష్టం చేశారు.



ఈ నిరసన ధర్నా కార్యక్రమంలో రేణుక, పుష్పమ్మ, యాదమ్మ, కిష్టమ్మ, జనార్దన్, వెంకట్, నిఖిల్ తదితర కార్మికులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాద బాధిత కుటుంబానికి మాజీ సర్పంచ్ పరామర్శ

- మృతుడి కుటుంబానికి రూ.5 వేల ఆర్థిక సాయం

- మహేష్ మృతిపై అనుముల శ్రీనివాస్‌రెడ్డి సంతాపం



త్రిపురారం మండలం, నవంబర్ 14, ప్రజా న్యూస్ నెట్‌వర్క్, రిపోర్టర్ గాసిరాం :

త్రిపురారం మండల కేంద్రంలోని ఎన్టీఆర్ కాలనీకి చెందిన పర్వతం అంజయ్య చిన్న కుమారుడు పర్వతం మహేష్ (24) ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో మాజీ సర్పంచ్ అనుముల శ్రీనివాస్‌రెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి, సంతాపం తెలియజేసి రూ.5 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో 1వ వార్డు సభ్యుడు చింతకాయల యాదయ్య, 2వ వార్డు సభ్యుడు రావుల శ్రీను, 10వ వార్డు సభ్యుడు నల్లగంటి శివన్, అవిరెండ్ల దానియేలు, ఎరుకల రామకృష్ణ, పర్రె కృష్ణ, ప్రశాంత్, సైదులు, గణేష్, తాటికొండ తిరుపయ్య తదితరులు పాల్గొన్నారు.

24 గంటల్లోనే చోరీ కేసు ఛేదన.. నేరేడుచర్ల పోలీసుల సత్తా!

- సాంకేతిక పరిజ్ఞానంతో నిందితుడి గుర్తింపు.. అరెస్ట్!

- ఎస్సై గోపాల్‌రెడ్డి దర్యాప్తు.. సీఐ చరమంద రాజు పర్యవేక్షణలో కేసు ఛేదన!

నేరేడుచర్ల, నవంబర్ 14, ప్రజా న్యూస్ నెట్‌వర్క్, షేక్ అబ్దుల్ రజాక్, జిల్లా ప్రతినిధి :

నేరేడుచర్ల పట్టణంలో జరిగిన నగదు చోరీ కేసును పోలీసులు అత్యంత వేగంగా ఛేదించి తమ దర్యాప్తు సామర్థ్యాన్ని చాటుకున్నారు. జానపాడు రోడ్డులోని గాంధీ చికెన్ సెంటర్ ఎదుట పార్క్ చేసిన బొలెరో వాహనం క్యాబిన్‌లో ఉంచిన బ్యాగు నుంచి రూ.7 వేల నగదు అపహరణకు గురైన ఘటనపై నవంబర్ 13న బాధితుడు ధరావత్ సైదా ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు అందిన వెంటనే కేసు నమోదు చేసిన నేరేడుచర్ల ఎస్సై గోపాల్‌రెడ్డి ప్రత్యేక దృష్టి సారించి దర్యాప్తును వేగవంతం చేశారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థంగా వినియోగిస్తూ ఆధారాలను సేకరించి నిందితుడి ఆచూకీ గుర్తించారు. కేవలం మరుసటి రోజే మిర్యాలగూడ మండలం గూడూరు గ్రామానికి చెందిన చింతలచెరువు తిరుమయ్య (46)ను అదుపులోకి తీసుకుని, అతని వద్ద నుంచి చోరీకి గురైన నగదులో రూ.5 వేలు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నిందితుడిని రిమాండ్ నిమిత్తం కోర్టులో హాజరుపరిచారు. కేసు నమోదైన 24 గంటల్లోనే నిందితుడిని గుర్తించి పట్టుకోవడం పోలీసుల వేగవంతమైన స్పందనకు, సమన్వయంతో సాగిన దర్యాప్తుకు నిదర్శనంగా నిలిచింది. ఈ కేసు ఛేదనలో ఎస్సై గోపాల్‌రెడ్డి చూపిన చొరవ, హుజూర్‌నగర్ సీఐ జి. చరమంద రాజు పర్యవేక్షణలో



పోలీసుల సమష్టి కృషి అభినందనీయం. ప్రజల ఆస్తులకు భద్రత కల్పించడంలో నేరాలపై తక్షణ స్పందన ఎంత ముఖ్యమో ఈ ఘటన మరోసారి చాటిచెప్పింది. ఈ వివరాలను హుజూర్‌నగర్ సీఐ జి. చరమంద రాజు వెల్లడించారు.

తెలంగాణ స్టేట్ డిజాస్టర్ రెస్పాన్స్, ఎమర్జెన్సీ అండ్ సివిల్ డిఫెన్స్ అసోసియేషన్ సంగారెడ్డి జిల్లా నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక





(సంగారెడ్డి మండలం) నవంబర్ 14 ప్రజా న్యూస్ నెట్వర్క్ ప్రతినిధి సంతోష్ కుమార్..

తెలంగాణ స్టేట్ డిజాస్టర్ రెస్పాన్స్, ఎమర్జెన్సీ అండ్ సివిల్ డిఫెన్స్ అసోసియేషన్ (తెలంగాణ స్టేట్ డిసాస్టర్ రెస్పాన్స్, ఎమర్జెన్సీ అండ్ సివిల్ డిఫెన్స్ అసోసియేషన్) సంగారెడ్డి జిల్లా నూతన కార్యవర్గ ఎన్నికలు శుక్రవారం జిల్లా కేంద్రంలో ప్రశాంత వాతావరణంలో నిర్వహించారు. ఈ ఎన్నికలలో అసోసియేషన్ సభ్యులందరూ ఏకాభిప్రాయంతో నూతన జిల్లా కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన జిల్లా కార్యవర్గ వివరాలను ప్రకటించారు. జిల్లా అధ్యక్షులుగా డి. శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ఎం.డి. అష్ఫాక్ అహ్మద్, ఉపాధ్యక్షులుగా ఎం. రాజ్ కుమార్, జిల్లా కోశాధికారిగా ఎం. సిద్ధయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఎన్నికల ప్రక్రియ అనంతరం రాష్ట్ర అడహాక్ అధ్యక్షులు దామోదర్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీనివాస్ నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులకు నియామక పత్రాలను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విపత్తుల నిర్వహణ, అత్యవసర పరిస్థితుల్లో సహాయక చర్యలు, ప్రజల ప్రాణాలు మరియు ఆస్తుల రక్షణలో డిజాస్టర్ రెస్పాన్స్, ఎమర్జెన్సీ అండ్ సివిల్ డిఫెన్స్ అసోసియేషన్ పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు.ప్రకృతి వైపరీత్యాలు, ప్రమాదాలు, ఇతర అత్యవసర పరిస్థితులు ఎదురైనప్పుడు ప్రజలకు తక్షణ సహాయం అందించడంలో అసోసియేషన్ సభ్యులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. సంగారెడ్డి జిల్లాలో నూతన కార్యవర్గం సమన్వయంతో పనిచేస్తూ సంస్థను మరింత బలోపేతం చేయాలని, ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ సేవా కార్యక్రమాలను విస్తృతం చేయాలని ఆకాంక్షించారు. అనంతరం నూతనంగా ఎన్నికైన జిల్లా అధ్యక్షులు డి. శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎం.డి. అష్ఫాక్ అహ్మద్ మాట్లాడుతూ తమపై నమ్మకం ఉంచి ఏకగ్రీవంగా ఎన్నుకున్న అసోసియేషన్ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర నాయకత్వం సూచనలు, సభ్యుల సహకారంతో జిల్లాలో అసోసియేషన్ అభివృద్ధికి కృషి చేస్తామని, విపత్తులు మరియు అత్యవసర పరిస్థితుల్లో ప్రజలకు అండగా నిలుస్తూ సేవా కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహిస్తామని తెలిపారు.సంగారెడ్డి జిల్లాలో అసోసియేషన్‌ను మరింత బలోపేతం చేయడంతో పాటు సభ్యుల ఐక్యత, సమన్వయం మరియు సేవాభావంతో ముందుకు సాగుతామని నూతన కార్యవర్గ సభ్యులు స్పష్టం చేశారు.

హుజూర్‌నగర్‌లో ప్రజా భద్రతకు పోలీసుల పెద్దపీట

- పీఎస్ఆర్ సెంటర్‌లో విజిబుల్ పోలీసింగ్.. రహదారులపై పోలీసుల పర్యవేక్షణ

- శాంతిభద్రతల పరిరక్షణే లక్ష్యంగా ఎస్ఐ హనుమాన్ చర్యలు



హుజూర్‌నగర్, నవంబర్ 14, ప్రజా న్యూస్ నెట్‌వర్క్, షేక్ అబ్దుల్ రజాక్, జిల్లా ప్రతినిధి :

హుజూర్‌నగర్ పట్టణంలో ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు. పట్టణంలోని పీఎస్ఆర్ సెంటర్ వద్ద ఎస్ఐ హనుమాన్ ఆధ్వర్యంలో వాహన తనిఖీలతో పాటు విజిబుల్ పోలీసింగ్ నిర్వహించారు. ప్రజలకు భద్రతపై నమ్మకం కల్పించడంతో పాటు రహదారులపై క్రమశిక్షణ, ట్రాఫిక్ నిబంధనల అమలుపై పోలీసులు దృష్టి పెట్టారు. వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, వాహన పత్రాలు కలిగి ఉండాలని, ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘించకుండా బాధ్యతాయుతంగా ప్రయాణించాలని సూచించారు. రహదారులపై నిర్లక్ష్యం ఇతరుల ప్రాణాలకు ప్రమాదకరంగా మారుతుందని గుర్తించి ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతకు సహకరించాలని పోలీసులు కోరారు. ప్రజలకు ఇబ్బందులు కలిగించే చర్యలు, అనుమానాస్పద కదలికలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ప్రజల సహకారంతో సురక్షితమైన హుజూర్‌నగర్ నిర్మాణానికి పోలీసు శాఖ కట్టుబడి ఉందని ఎస్ఐ హనుమాన్ తెలిపారు.

రైతులని ఇబ్బంది పెట్టొద్దు తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ..

జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బంటు వెంకటేశ్వర్లు.

మిర్యాలగూడ నవంబర్ 14 (ప్రజా న్యూస్ నెట్వర్క్ పి వెంకటయ్య)



మిర్యాలగూడ లో రైతులు ఆరు కాల కష్టపడి ఓరి పండిస్తే తీరా మిల్లుల దగ్గరికి పోగానే గుమస్తాలు ధాన్యాన్ని సీకు ద్వారా బయటికి తీసి ట్రేలు పోసి ధాన్యం ఖరీదు చేసే గుమస్తా లు రైతులని అగౌరపరిచే విధంగా మాట్లాడుతున్నారు. జెఎస్ఆర్ సన్న రకంలో 10 రకాల ధాన్యం ఉన్నది. అదే ధాన్యం మిట్ట ప్రాంతాలలో సన్నగా ఒంపులు కొద్దిగా దొడ్డుగా ఉంటది. ఒకే ధాన్యాన్ని గుమస్తాలు రెండు రకాలుగా విభజించి దొడ్డు రకం సన్న రకం అని చెప్పి మా దగ్గర ఈ ఖరీదు లేదని వాళ్ళ ఇష్టం వచ్చినట్టుగా తిప్పుతా ఉన్నారు. మిల్లర్లు యాజమాన్యం3500 కంటే తక్కువ కొనమని చెప్పేసి ఇవ్వాలా 3100. 3000. 31 50 ఈ విధంగా ఖరీదు చేసినారు. నెంబర్ వన్ రకం తీసుకురా నీకు మంచి రేట్లు వేస్తామని చెప్పినారు .అయినా రైతులుఆ బాధలు పడలేక అమ్మేందుకు సిద్ధమైన దాంట్లో తాలున్నదని నీళ్లు సరిగా పారలేదు గింజ గట్టిగా లేదు రకరకాల కొర్రీలు పెట్టి రైతులని ఇబ్బంది పెడుతున్నారు. తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం తెలుసుకొని రైతుల దగ్గరికి పోయినారు.ఇవాళ మిల్లర్లు ఒక టన్ను పొట్టు పదివేల 300 రూపాయలకు కొనుగోలు చేస్తున్నామని చెప్పి రైతుల దగ్గర నుండి ధాన్యం కొనుగోలు చేసేందుకు అనేక కొర్రీలు పెడుతున్నారని వారన్నారు. ఒక రైతు రెండు ట్రాక్టర్ల ధాన్యాన్ని వేరువేరు మిల్లులకు తోలితే ఆ ధాన్యాన్ని ఒక మిల్లులో జెఎస్ఆర్ కింద కొనుగోలు చేసి ఇంకొక మిల్లులో ఖరీదు చేసే గుమస్తా శివ ఆ ధాన్యాన్ని మహేంద్ర చింట్ల లెక్క కట్టి నారు.అతను ఆ ధాన్యాన్ని మేం కొనుగోలు చేయమని చెప్పినారు. మహేంద్ర సింట్లు100 రోజుల పంట జెఎస్ఆర్ సన్న రకానికి సంబంధించినటువంటి ఏ పంటైనా కూడా 135 రోజుల పంట ఆమాత్రం గుమస్తాలకు తెలవకుండా అతను నోటికి ఏది వస్తే అది మాట్లాడి రైతులని పూచక పుల్ల లెక్క చూస్తున్నారని వారన్నారు. కొన్ని మిల్లులలో గుమస్తాలు చెప్పిందే వేదం అన్నట్టుగా వారు మాటలే శాసనం అన్నట్టుగా కొంతమంది గుమస్తాలు రైతులను ఆ విధంగా ఇబ్బంది పెడుతున్నారు. గుమస్తాలు ఒకసారి మీరు ఆలోచన చేసి రైతుల్ని అగౌర పరచకుండా మీ ఇష్టం వచ్చినట్టు మాట్లాడితే భవిష్యత్తులో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం వైపు నుండి వారికి తెలియజేస్తున్నాను. ఈ కార్యక్రమంలో చింత మల్ల రాములు ,వినయ్, రఘు స్వామి, నరేంద్ర స్వామి, పుల్లయ్య, రమేష్ ,ఇదయ్య, రామకృష్ణ ,ఆంజనేయులు తదితరులు ఉన్నారు.

విద్యతోనే వ్యక్తి నిర్మాణం..

పుస్తక పఠనంతోనే విజ్ఞాన వికాసం!

- గ్రంథాలయాలు జ్ఞాన సంపదకు నిలయాలు.. కలెక్టర్ తేజస్వి నందలాల్ పవార్

- జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను ప్రారంభించిన కలెక్టర్, ఎస్పీ



సూర్యాపేట, నవంబర్ 14, ప్రజా న్యూస్ నెట్‌వర్క్, షేక్ అబ్దుల్ రజాక్, జిల్లా ప్రతినిధి :

విద్య ద్వారానే వ్యక్తి నిర్మాణం సాధ్యమవుతుందని, పుస్తక పఠనంతో మనిషిలో జ్ఞానం, ఆలోచనా శక్తి పెంపొందుతాయని జిల్లా కలెక్టర్ తేజస్వి నందలాల్ పవార్ అన్నారు. శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని జిల్లా గ్రంథాలయంలో జిల్లా ఎస్పీ నరసింహతో కలిసి జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రంథాలయాలు కేవలం పుస్తకాలు చదివే ప్రదేశాలు మాత్రమే కాకుండా విజ్ఞానాన్ని పెంపొందించే కేంద్రాలని పేర్కొన్నారు. పుస్తక పఠనం ద్వారా ప్రపంచంలోని వివిధ అంశాలపై అవగాహన పెరుగుతుందని, నూతన ఆవిష్కరణలకు అవసరమైన ఆలోచనలు, సృజనాత్మకత అభివృద్ధి చెందుతాయని వివరించారు. విద్యావంతులకు సమాజంలో ఎల్లప్పుడూ గౌరవం ఉంటుందని, ప్రతి ఒక్కరూ చదువును జీవితంలో భాగం చేసుకోవాలని సూచించారు. విద్యా వికాసంలో గ్రంథాలయాల పాత్ర కీలకమని పేర్కొంటూ, సూర్యాపేట జిల్లాలో గ్రంథాలయాలకు నూతన భవనాల నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ హరి సింగ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు, కార్యదర్శి రాంచందర్ నాయక్, గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ముఖ్య సమాచారం ఆహ్వానం

నూతన పెన్షన్ మంజూరు ఉత్తర్వుల పంపిణీ కార్యక్రమం,..



((((((ప్రజా న్యూస్ నవంబర్ 14 ఆందోల్ ప్రతినిధి మహమ్మద్ ఆబేద్)))))

కౌన్సిలర్ సభ్యులకు కో-ఆప్షన్ సభ్యులకు నమస్కారం. ఆందోల్‌జోగిపేట మున్సిపాలిటీ పరిధిలో నూతనంగా పెన్షన్లు మంజూరైన లబ్ధిదారులకు మంజూరు ఉత్తర్వుల పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించనున్నాము. తేదీ: 16-11-2026 (సోమవారం) సమయం: ఉదయం 10:30 గంటలకు వేదిక: లక్ష్మీదేవి గార్డెన్, చందంపేట రోడ్డు, జోగిపేట ఈ కార్యక్రమానికి గౌరవనీయులైన తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ దామోదర్ రాజనర్సింహ జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారు. కావున, ప్రతి వార్డులోని నూతన పెన్షన్ లబ్ధిదారులకు ఈ కార్యక్రమం గురించి ముందస్తు సమాచారం అందించి, వారు కార్యక్రమానికి హాజరయ్యేలా తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము.అలాగే, కౌన్సిలర్ సభ్యులు మరియు కో-ఆప్షన్ సభ్యులందరూ తప్పనిసరిగా హాజరై, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా మనవి.ప్రజా సంక్షేమ కార్యక్రమాల్లో మీ భాగస్వామ్యం ఎంతో విలువైనది. మీ అందరి హాజరు, సహకారం ఈ కార్యక్రమానికి మరింత గౌరవాన్ని చేకూరుస్తాయి. మీ అందరి హాజరు ఎంతో ముఖ్యం.

ఇట్లు,
మున్సిపల్ చైర్మన్ ఎస్ కృష్ణారెడ్డి,వైస్,చైర్మన్ చిట్టి బాబు
ఆందోల్‌జోగిపేట మున్సిపాలిటీ

సంగారెడ్డి నియోజకవర్గ సమస్యల పరిష్కారానికి కలెక్టర్‌కు ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ వినతి

రెండు, మూడు రోజుల్లో సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం: కలెక్టర్ ప్రతీక్ జైన్

(సంగారెడ్డి మండలం) నవంబర్ 14 ప్రజా న్యూస్ నెట్వర్క్ ప్రతినిధి సంతోష్ కుమార్..



సంగారెడ్డి నియోజకవర్గ పరిధిలో ప్రజలు, రైతులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల మంజూరు, ధాన్యం కొనుగోళ్లలో రైతుల ఇబ్బందులు, భూసేకరణలో రైతులకు న్యాయం, గ్రామాలకు అవసరమైన భూముల కేటాయింపు, రహదారుల అభివృద్ధి తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు.నియోజకవర్గంలో ప్రతిపాదించిన 823 ఇందిరమ్మ ఇళ్లలో 207 మాత్రమే మంజూరయ్యాయని, మిగిలిన 616 ఇళ్లను కూడా వెంటనే మంజూరు చేయాలని కోరారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని రైస్ మిల్లులకు తరలించి రైతుల ఖాతాల్లో డబ్బులు త్వరగా జమ చేయాలని విజ్ఞప్తి చేశారు.

మామిడిపల్లి ఈద్గా స్థల సమస్యను పరిష్కరించాలని, మునిదేవునిపల్లి, ఆరూర్ గ్రామాల్లో భూసేకరణ సమయంలో రైతులకు పూర్తి పరిహారం చెల్లించాలని, గ్రామాల భవిష్యత్తు అవసరాల కోసం 20 ఎకరాల భూమి సహా అవసరమైన స్థలాలను కేటాయించాలని కోరారు. చెర్యాల గ్రామంలో కుల సంఘాల భవనాలకు ఇప్పటికే కేటాయించిన స్థలాలను భూసేకరణ నుంచి మినహాయించాలని తెలిపారు.సంగారెడ్డి బైపాస్ రోడ్డును టౌన్ ప్లానింగ్ మ్యాప్ ప్రకారం 60, 80 అడుగుల వెడల్పుతో నిర్మించి, డివైడర్లు, వీధి దీపాలు ఏర్పాటు చేయాలని కోరారు. పోతిరెడ్డిపల్లి స్మశానవాటికకు అదనపు స్థలం కేటాయించి అవసరమైన సదుపాయాలు కల్పించాలని, సంగారెడ్డి చౌరస్తా వద్ద బస్టాండ్ నిర్మించాలని విజ్ఞప్తి చేశారు.అదేవిధంగా కొండాపూర్, నాగాపూర్ గ్రామాల్లో ఇరిగేషన్ కల్వర్టులు నిర్మించాలని, రాబోయే వేసవిని దృష్టిలో ఉంచుకొని సంగారెడ్డి పట్టణంలో తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకొని అవసరమైన ప్రాంతాల్లో బోర్‌వెల్లు మంజూరు చేయాలని కలెక్టర్‌ను కోరారు.ఎమ్మెల్యే ప్రస్తావించిన సమస్యలపై జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సానుకూలంగా స్పందిస్తూ, సంబంధిత అధికారులతో చర్చించి రెండు, మూడు రోజుల్లో సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజలు, రైతుల సమస్యలకు ప్రాధాన్యతనిస్తూ పరిష్కరిస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో మాజీ సీడీసీ చైర్మన్ బుచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కుషాయిగూడ బస్‌స్టాప్ ట్రాఫిక్ బారికేడ్ల సమస్యకు పరిష్కారం..

ప్రజల ఐక్య పోరాటానికి విజయం



హైదరాబాద్ మేడ్చల్,మల్కాజ్గిరి జిల్లా ప్రతినిధి కె శివ కుమార్ నవంబర్ 10 : (ప్రజా న్యూస్ నెట్‌వర్క్)

కుషాయిగూడ బస్‌స్టాప్ వద్ద ట్రాఫిక్ బారికేడ్ల కారణంగా బస్సుల రాకపోకలకు ఏర్పడిన అంతరాయాన్ని తొలగించడంలో ప్రత్యేక చొరవ చూపిన ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డికి కుషాయిగూడ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసింది. గత మూడు నెలలుగా కుషాయిగూడ వెల్ఫేర్ అసోసియేషన్, స్థానిక కాలనీల ప్రజలు, వ్యాపారులు ఐక్యంగా చేసిన కృషి ఫలించి సమస్య పరిష్కారం కావడం ఎంతో సంతోషంగా ఉంది.ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా సంబంధిత అధికారులతో మాట్లాడి చొరవ చూపిన పరమేశ్వర్ రెడ్డి,ఈ ప్రయత్నంలో భాగస్వాములైన అసోసియేషన్ సభ్యులకు, స్థానిక కాంగ్రెస్ నాయకులకు మరియు ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక అభినందనలు.

బాలల ఉజ్వల భవిష్యత్తే రాష్ట్ర, దేశ ప్రగతికి పునాది...



విశాఖపట్నం, నవంబర్14 : ప్రజా న్యూస్ నెట్వర్క్, విశాఖపట్నం స్టాఫ్ రిపోర్టర్,పీ.ఎం. నాయుడు.

జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా చిన్నారులందరికీ నా హృదయపూర్వక శు భాకాంక్షలు. నేటి బాలలే రేపటి భావి భారత పౌరులు. వారిలో ఆత్మవిశ్వాసం, సృజనాత్మకత, నైపుణ్యాలను పెంపొందిస్తూ ఉన్నత లక్ష్యాలను సాధించేలా ప్రోత్సహించడం మనందరి బాధ్యత. బాలల విద్య, ఆరోగ్యం, భద్రత, సమగ్ర అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ వారి ఉజ్వల భవిష్యత్తుకు భరోసా కల్పించాలి. చిన్నారుల అభ్యున్నతితోనే రాష్ట్రం, దేశం మరింత ప్రగతి సాధిస్తాయని ఆకాంక్షిస్తున్నాను.

దామరచర్ల మండల సర్పంచుల ఫోరం నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

ప్రధాన కార్యదర్శిగా కేతావత్ బాల (టపాస్ బాలు) ఎన్నిక



దామరచర్ల న్యూస్:
దామరచర్ల మండల సర్పంచుల ఫోరం నూతన కమిటీని ఈరోజు మండలంలోని సర్పంచులందరూ కలిసి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కమిటీలో కేతావత్ తండ గ్రామ సర్పంచ్ కేతావత్ బాల (టపాస్ బాలు) ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.నల్గొండ పార్లమెంట్ సభ్యులు శ్రీ రఘువీర్ రెడ్డి, శాసనసభ్యులు శ్రీ బత్తుల లక్ష్మారెడ్డి (బి.ఎల్.ఆర్.), శాసనమండలి సభ్యులు శ్రీ కేతావత్ శంకర్ నాయక్ సహకారం, మార్గదర్శకత్వంతో ఈ కమిటీ ఏర్పాటు జరిగినట్లు తెలిపారు.మండలంలోని ఆరు గ్రామాల సర్పంచులతో పూర్తిస్థాయి మండల సర్పంచుల ఫోరం కమిటీ ఏర్పడింది. మండలంలోని అన్ని గ్రామాల సమగ్ర అభివృద్ధికి కృషి చేయడంతో పాటు, సర్పంచులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ప్రధాన కార్యదర్శిగా టపాస్ బాలు తన వంతు కృషి చేయనున్నారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన ప్రధాన కార్యదర్శి కేతావత్ బాల (టపాస్ బాలు)కు పలువురు అభినందనలు తెలియజేశారు.?

పేద విద్యార్థుల కలలకు రెక్కలు తొడిగే దేవాలయాలు గురుకుల కళాశాలలు


: బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద .



కుత్బుల్లాపూర్. నవంబర్.14 ప్రజా న్యూస్ నెట్వర్క్ ..
కేంద్ర ప్రభుత్వ సంస్థ హెచ్ఏఎల్ కంపెనీ సౌజన్యంతో సీఎంసీ నిజాంపేట్ సర్కిల్ బాచుపల్లి లో దాదాపు 22.50 కోట్ల రూపాయల వ్యయంతో అధునాతన వసతులతో మూడు అంతస్తుల్లో నూతనంగా నిర్మించిన తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల, మహిళా డిగ్రీ కళాశాల నూతన భవన ప్రారంభోత్సవానికి రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్, బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ , హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ హెచ్ ఏ ఎల్ చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ కె.రవి ముఖ్యఅతిథులుగా హాజరై కళాశాల భవనాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...బాలికలకు ఆధునిక మౌలిక సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్యను అందిస్తూ పేద విద్యార్థినిల కలలకు రెక్కలు తొడుగుతూ గురుకుల విద్యాసంస్థలు మరింత అభివృద్ధి చెందాలన్నారు. పేద విద్యార్థినిల విద్యాభివృద్ధికి కృషి చేస్తూ ప్రభుత్వ కళాశాలల నిర్మాణం ద్వారా హెచ్ఏఎల్ సంస్థ చేస్తున్న సేవలు అభినందనీయమని అన్నారు. విద్యార్థినుల విద్యా అవసరాలను దృష్టిలో ఉంచుకొని తరగతి గదులు, బోధనా ప్రయోగశాలలు, పరీక్షల నిర్వహణకు అవసరమైన ప్రత్యేక విభాగాలు, పరిపాలనా కార్యాలయాలు, క్రీడలు మరియు ఇతర వినోద కార్యకలాపాలకు సంబంధించిన సౌకర్యాలను సమగ్రంగా ఏర్పాటు చేశారు. అంతకముందు ముఖ్య అతిథులు విద్యార్థినుచే గౌరవ వందన స్వాగతాన్ని స్వీకరించారు.ఈ కార్యక్రమంలో హెచ్ఏఎల్ డైరెక్టర్ హెచ్ఆర్ ఎం.జి.బాలసుబ్రమణ్య, సాంఘిక సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బి.విజయేంద్ర బోయి, సెక్రెటరీ జి.రవి, ఎస్సీ కార్పొరేషన్ వైస్ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ మల్లయ్య భట్, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. ఇష్రత్, కళాశాల అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

చిలుకూరులో ఘనంగా శ్రీ అయ్యప్ప స్వామి నగర సంకీర్తన





చిలుకూరు, నవంబర్ 14, (ప్రజా న్యూస్ నెట్ వర్క్ సూరిబాబు)
చిలుకూరు మండల కేంద్రంలో కాంపాటి గురవయ్య గురు స్వామి 18 వ పడి శ్రీ అయ్యప్ప స్వామి మహా మండలి పడిపూజ సందర్భంగా చిలుకూరు గ్రామంలోని ప్రధాన కూడలిలో శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం పీఠం శ్రీ అయ్యప్ప స్వామి భక్త బృందం కొత్త చిలుకూరు ఆధ్వర్యంలో(నగర సంకీర్తన) గ్రామ ఊరేగింపు ను శనివారం ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా జేజే నగర్ కాలనీలోని గురవయ్య స్వామి ఇంటి నుండి 108 దివ్య జ్యోతులతో అయ్యప్ప స్వామి గ్రామ ఊరేగింపు ప్రారంభమై చిలుకూరు గ్రామంలోని ప్రధాన వీధుల్లో శ్రీ అయ్యప్ప స్వామి గ్రామ ఊరేగింపు (నగర సంకీర్తన) వైభవంగా కొనసాగింది, ఈ కార్యక్రమంలో శ్రీ అయ్యప్ప స్వాములు, శివ స్వాములు, నరసింహ స్వాములు, మహిళా భక్తులు పాల్గొన్నారు..

శివగంగ లిఫ్ట్ ద్వారా ఎర్రకుంట చెరువును నింపాలి!

– నీటి కోసం అంబేద్కర్ విగ్రహం వద్ద రైతుల ధర్నా!

– పశువులు మృత్యువాత పడుతున్నా స్పందనేదీ? – మంత్రి ఉత్తమ్ స్పందించకపోతే హైదరాబాద్‌లో నిరవధిక ఆందోళన!

చింతలపాలెం మండలం, నవంబర్ 14, ప్రజా న్యూస్ నెట్‌వర్క్, షేక్ అబ్దుల్ రజాక్, జిల్లా ప్రతినిధి :



శివగంగ లిఫ్ట్ ద్వారా ఎర్రకుంట తండా చెరువును తక్షణమే నింపి తమ పశువులు, వ్యవసాయాన్ని కాపాడాలని డిమాండ్ చేస్తూ చింతలపాలెం మండలం ఎర్రకుంట తండా రైతులు, గ్రామస్థులు శనివారం మండల కేంద్రంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. వర్షాభావ పరిస్థితులు, ఎల్‌నినో ప్రభావంతో తండాలో తీవ్ర నీటి ఎద్దడి ఏర్పడిందని, చెరువు పూర్తిగా ఎండిపోవడంతో పశువులకు కనీసం తాగునీరు కూడా అందని దుస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. నీరు లేక రోజుకో పశువు మృత్యువాత పడుతున్నా అధికారులు, పాలకులు పట్టించుకోకపోవడం పట్ల నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నిరుద్యోగ జేఏసీ కన్వీనర్ ధరావత్ నరసింహ మాట్లాడుతూ రైతుల జీవనాధారమైన పశువులను కాపాడేందుకు ప్రభుత్వం తక్షణమే స్పందించాలని డిమాండ్ చేశారు. శివగంగ లిఫ్ట్ ద్వారా ఎర్రకుంట తండా చెరువును యుద్ధప్రాతిపదికన నింపేందుకు చర్యలు చేపట్టాలని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని కోరారు. తమ సమస్యను పరిష్కరించకపోతే తండా రైతులందరినీ సమీకరించి హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద నిరవధిక ధర్నా చేపడతామని హెచ్చరించారు. నీటి కొరతతో పశుసంపదకు నష్టం వాటిల్లుతోందని, తక్షణ నీటి విడుదలే తమకు పరిష్కారమని స్పష్టం చేశారు. ఆందోళనలో బంజారా జేఏసీ నాయకులు బోడ కృష్ణ, భూనోత్ నాగరాజు, భూక్య నాగు, రైతులు వాంకడోత్ లావ్య, పాన్య, సామ్య, భూక్య నాగేశ్వరరావు, వాంకడోత్ రామచంద్, ధరావత్ చందు తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల సంక్షేమానికి అండగా ఉంటాం..

– టిడబ్ల్యూజేఎఫ్ కుత్బుల్లాపూర్ నూతన కమిటీకి ఎమ్మెల్యే కేపీ వివేకానంద్, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ అభినందనలు..

– జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ





కుత్బుల్లాపూర్,నవంబర్14 ప్రజా న్యూస్ నెట్వర్క్ ..
ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధులుగా నిలుస్తూ ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో జర్నలిస్టుల పాత్ర ఎంతో కీలకమని బీఆర్ఎస్ ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ గౌడ్, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, అన్నారు. జర్నలిస్టుల సంక్షేమం, హక్కుల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని ఆకాంక్షించారు.టిడబ్ల్యూజేఎఫ్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ నూతన కమిటీ ఎన్నికైన సందర్భంగా శనివారం సంఘం ప్రతినిధులు ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ గౌడ్, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారికి శాలువాలు కప్పి సత్కరించారు. నూతన కమిటీ సభ్యులను వారు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ గౌడ్ మాట్లాడుతూ, ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంలో జర్నలిస్టుల పాత్ర ప్రశంసనీయమని, సమాజ హితం కోసం నిరంతరం పనిచేసే జర్నలిస్టుల సంక్షేమానికి తన సంపూర్ణ సహకారం ఎల్లవేళలా ఉంటుందని భరోసా ఇచ్చారు. నూతన కమిటీ ఐక్యతతో ముందుకు సాగుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు.మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ, సమాజ అభివృద్ధిలో జర్నలిస్టుల పాత్ర కీలకమని, ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు వెలుగులోకి తీసుకొస్తూ సమాజానికి సేవలందిస్తున్న జర్నలిస్టులకు తగిన గుర్తింపు, గౌరవం లభించాలని అన్నారు. జర్నలిస్టుల సంక్షేమం, హక్కుల పరిరక్షణ కోసం టిడబ్ల్యూజేఎఫ్ చేపట్టే కార్యక్రమాలకు తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని స్పష్టం చేశారు.అనంతరం పేట్ బషీరాబాద్ సీఐ శ్రీధర్ రెడ్డి ని కలిసి శాలువాతో సత్కరించారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. నిరంతరం ప్రజాసేవలో నిమగ్నమయ్యే జర్నలిస్టుల సేవలు అభినందనీయమని సిఐ శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు. నూతన కమిటీ సమన్వయంతో ముందుకు సాగుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ఐక్యంగా పోరాడాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా టిడబ్ల్యూజేఎఫ్ నాయకులు మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపాలని, అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ కార్డులు అందించి ప్రోత్సహించాలని విజ్ఞప్తి చేశారు. జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ, సమస్యల పరిష్కారమే లక్ష్యంగా సంఘం నిరంతరం పనిచేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూజేఎఫ్ మేడ్చల్ జిల్లా కార్యదర్శి అశోక్, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అధ్యక్షులు ఏ. గోవిందరావు, కార్యదర్శి పి. బ్రహ్మచారి, ఉపాధ్యక్షుడు ఎం. దివాకర్, సంయుక్త కార్యదర్శి శ్రీశైలం,కమిటీ సభ్యులు కుమార్ గౌడ్, సాయిరాజ్, ప్రవీణ్, సుస్మిత రెడ్డి,ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్‌లో యుటిఎఫ్ మహాసభల మహాజోరు.. పట్టణమంతా ఎర్రజెండాల సందడి!

– ఉపాధ్యాయుల భారీ ర్యాలీతో హోరెత్తిన పట్టణం.. పతాకావిష్కరణలతో ప్రతి వీధిలో సంఘీభావం!

– ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణే లక్ష్యం.. రెండు రోజుల పాటు హోరాహోరీగా జిల్లా మహాసభలు!

హుజూర్‌నగర్, నవంబర్ 14, ప్రజా న్యూస్ నెట్‌వర్క్, షేక్ అబ్దుల్ రజాక్, జిల్లా ప్రతినిధి :





హుజూర్‌నగర్ పట్టణం శనివారం ఉపాధ్యాయ ఉద్యమ నినాదాలతో మారుమోగింది. టీఎస్‌యుటిఎఫ్ సూర్యాపేట జిల్లా ఆరో మహాసభల సందర్భంగా పట్టణంలోని ప్రధాన వీధులన్నీ సంఘం జెండాలతో కళకళలాడగా, పతాకావిష్కరణలు, ఉపాధ్యాయుల భారీ ర్యాలీతో ఎక్కడ చూసినా మహాసభల సందడే కనిపించింది. నవంబర్ 14, 15 తేదీల్లో రెండు రోజుల పాటు నిర్వహిస్తున్న ఈ మహాసభల తొలిరోజు కార్యక్రమాలు పట్టణంలోని టౌన్‌హాల్‌లో ఘనంగా జరిగాయి. కొత్త బస్టాండ్ నుంచి టౌన్‌హాల్ వరకు సాగిన ఉపాధ్యాయుల ర్యాలీ పట్టణంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ప్రభుత్వ విద్యారంగాన్ని పరిరక్షించాలి, ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి, ఉపాధ్యాయులను బోధనకే పరిమితం చేయాలి అనే ప్రధాన డిమాండ్లతో నాయకులు, ఉపాధ్యాయులు తమ గళాన్ని వినిపించారు. మహాసభల ప్రారంభ సమావేశంలో మాజీ శాసనమండలి సభ్యులు అలుగుబెల్లి నర్సిరెడ్డి ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణ బాధ్యత ప్రభుత్వం, ఉపాధ్యాయులు, సమాజంపై ఉందని స్పష్టం చేశారు. టీఎస్‌యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆదిమూలం వెంకట్ బోధనేతర పనుల భారాన్ని తగ్గించి ఉపాధ్యాయులకు పూర్తిస్థాయిలో బోధనకు అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర పూర్వ అధ్యక్షుడు సీహెచ్ రాములు రెండో పీఆర్సీ అమలుపై ప్రభుత్వాన్ని కోరారు. విద్యా, చైతన్య సదస్సులతో తొలిరోజు మహాసభలు ఉత్సాహభరితంగా సాగాయి. ఉపాధ్యాయుల సమస్యలు, ప్రభుత్వ విద్యారంగ భవిష్యత్తుపై చర్చలకు వేదికగా నిలిచిన ఈ మహాసభలు ఆదివారం కూడా కొనసాగనున్నాయి. రెండో రోజు జరిగే సమావేశాల్లోనూ విద్యారంగ పరిరక్షణ, ఉపాధ్యాయుల హక్కులు, సంఘ భవిష్యత్ కార్యాచరణపై చర్చించనున్నారు. హుజూర్‌నగర్ పట్టణాన్ని యుటిఎఫ్ జెండాలతో నింపిన ఈ మహాసభలు ఉపాధ్యాయుల ఐక్యతను, ప్రభుత్వ విద్యారంగంపై వారి నిబద్ధతను చాటిచెప్పాయి.

నేడే వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆధ్వర్యంలో

- జాబ్ మేళాలు సద్వినియోగం చేసుకోండి. - 6వ వార్డు కౌన్సిలర్ రాచకొండ జ్యోతి ప్రదీప్ గౌడ్.

ప్రజా ప్రజా న్యూస్ నవంబర్ 14 అందోల్ ప్రతినిధి మహమ్మద్ ఆబేద్)
నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించి, వారి భవిష్యత్తుకు భరోసా కల్పించాలనే లక్ష్యంతో వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆధ్వర్యంలో ఆందోల్ నియోజకవర్గంలో మెగా జాబ్ మేళా నిర్వహించనున్నారు.నేడే 15వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటలకు జేఎన్టీయూ కళాశాల, సుల్తాన్‌పూర్, చౌటకూరు మండలం వేదికగా జాబ్ మేళా జరగనుంది.ఈ జాబ్ మేళా ద్వారా ప్రముఖ ఎలక్ట్రానిక్స్ తయారీ సంస్థల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నారు. 10వ తరగతి నుంచి పై చదువులు చదివిన అభ్యర్థులు అర్హులు. 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవచ్చు. ఉద్యోగ వివరాలు:
నెల జీతం: ₹9,288
పని ప్రదేశం: కొంగర కలాన్, కేకే పార్క్, హైదరాబాద్
విధులు: రొటేషనల్ షిఫ్ట్ విధానం
వారానికి ఒకరోజు సెలవు
ఉచిత భోజనం, ఉచిత రవాణా సదుపాయం
అభ్యర్థులు తీసుకురావాల్సిన పత్రాలు:
1. ఆధార్ కార్డు
2. పాన్ కార్డు
3. పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు
4. బ్యాంక్ పాస్‌బుక్



5. విద్యార్హత సర్టిఫికెట్లు
అర్హత కలిగిన నిరుద్యోగ యువత ఈ మెగా జాబ్ మేళాకు హాజరై ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరారు.
మరిన్ని వివరాలకు:
రాధిక 9059618521
నవీన్ 9398946830
మూర్తి 7842461759